ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 21 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 184 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గల్ఫ్ కార్మికులకు భరోసా



## సింగరేణి కార్మికులకు
# దసరా బోనస్

-రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటించిన ప్రభుత్వం
-ఒక్కొక్కరికి లక్షా 90వేల బోనస్ ప్రకటన
-ఒప్పంద కార్మకులకు 5వేల చొప్పన బోనస్
-వివరాలు వెల్లడించిన డిప్యూటి సిఎం భట్టి


**హైదరాబాద్,సెప్టెంబర్20(అక్షరం న్యూస్):** సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది.దసరా పండుగకు ముందుగానే సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే లాభాల్లో వాటా కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సింగరేణిది కీలక పాత్ర అని.. లాభాల్లో వాటాను దసరా ముందు కార్మికులకు అందిస్తున్నామన్నారు. కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1.90 లక్షల చొప్పున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోనస్ ప్రకటించారు. దసరా ముందు లాభాల్లో వాటా పంచి కార్మికుల కుటుంబాల్లో ఆనందం చూడాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందుకోసం రూ.796 కోట్లు కేటాయించామన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిపాదన మేరకు సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారు. సింగరేణి కార్మికులకు బోనస్ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చింది. దాంతో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటిస్తున్నాం. దసరా కంటే ముందుగానే సింగరేణిలో లాభాల వాటా పంచడం ద్వారా కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలనుకున్నాం అని అన్నారు.





## తిరుమల లడ్డూలో
# కల్తీ నెయ్యి

తక్షణ నివేదికకు ఆదేశించిన సిఎం చంద్రబాబు



**అమరావతి,సెప్టెంబర్20(అక్షరం న్యూస్):** తిరుమల కల్తీ లడ్డూ వివాదం రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతోంది. తిరుమల కల్తీ లడ్డూపై ప్రతిఒక్కరు తీవ్రంగా ఖండిస్తున్నారు. శ్రీవారి లడ్డూ తయారీలో అపవిత్ర పదార్థాలు వినియోగించిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారంపై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆందోళనలు, భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

## హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా
# నిబంధనలు

-169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది
-రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం
-మూడు వర్శిటీలకు పేర్లు మారుస్తూ నిర్ణయం
-తెలంగాణ కేబినేట నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు

**హైదరాబాద్,సెప్టెంబర్20(అక్షరం న్యూస్):** హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలిస్తూ తెలంగాణ కేబినేట్ నిర్ణయించింది. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై కేటాయించనున్నారు. 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి






## కల్తీ నెయ్యి అంటూ బాబు కట్టుకథలు

**భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమా**
**ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్నే కొనసాగించాం**
**డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట**
**మీడియా సమావేశంలో మాజీ సిఎం జగన్ ఆగ్రహం**



**అమరావతి,సెప్టెంబర్20(అక్షరం న్యూస్):** తిరుమల ప్రసాదంలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పందించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఖండించారు. ఒక సీఎం ఇలా అబద్దాలు ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా? అని నిలదీశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన జగన్.. తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ జరిగినట్లు వంద రోజుల తరువాత ఎందుకు బయటకొచ్చిందని ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే కల్తీ జరిగినట్లు తేలిందన్నారు.

## రాగల మూడ్రోజులు
# తెలంగాణకు వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక



**హైదరాబాద్,సెప్టెంబర్20(అక్షరం న్యూస్):** తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ఆజరీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, మన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో వర్షాలు కురుస్తాయని చెప్పింది.

## గ్రామీణ ప్రాంతాలకు వ్యాపారాలు
# విస్తరించాలి

మహిళలు సమాజ సృష్టికర్తలన్న మంత్రి సీతక్క



# ఓటుకు నోటు కేసు...బదిలీ కుదరదు

**ఊహాజనిత అంశాలతో పిటిషన్ దాఖలు**
**కేసు వివరాలను రేవంత్‌కు రిపోర్ట్ చేయొద్దు**
**ఎసిబికి ఆదేశాలు ఇచ్చిన సుప్రీం ధర్మాసనం**

న్యూఢిల్లీ,సెప్టెంబర్20(అక్షరం న్యూస్): సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అలాగే సిఎం రేవంత్‌కు ఊరట దక్కింది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.



## సింగరేణి కార్మికులకు
# దసరా బోనస్

2023-24 ఏడాదిలో సింగరేణికి రూ.4,701 కోట్లు లాభం వచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటిస్తున్నట్టు చెప్పారు. సగటున ఒక్కో కార్మికుడికి రూ.1.90లక్షలు బోనస్ వస్తుందన్నారు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఒప్పంద ఉద్యోగులకు కూడా ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. సింగరేణి లాభాల్లో 33 శాతం బోనస్‌గా ప్రకటించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కంటే రూ.20వేలు అదనంగా బోనస్ ప్రకటించామని, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒప్పంద ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాను దసరా బోనస్ గా ప్రకటించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రూ.4,701 కోట్ల రూపాయల్లో రూ.796 కోట్లను సింగరేణి కార్మికులకు పంచుతున్నాం. ఒక్కొక్క సింగరేణి కార్మికుడికి 1 లక్షా 90వేలు బోనస్ ఇస్తున్నాం. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.6 వేలు ఇస్తాం. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం ఇదే మొదటి సారి. గత ఏడాది కంటే 20 వేలు అధికంగా బోనస్ ఇచ్చాం. సింగరేణి లాభాల్లో 33 శాతం వాటాను కార్మికులకు బోనస్ గా అందిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సైతం తమ వంతు పాత్ర పోషించారని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ప్రభుత్వానికి తలమానికమని, సింగరేణి ఉత్పత్తిని పెంచుతూ ఇతర రాష్ట్రాలకు కూడా బొగ్గు ఎగుమతి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సింగరేణిని విస్తరిస్తూ కొంత పెట్టుబడి పెట్టే నిర్ణయాన్ని కూడా తీసుకున్నామన్నారు. సింగరేణిలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని.. తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ ఇస్తున్నామన్నారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేలు బోనస్

అందిస్తామన్నారు. లాభాలు కార్మికులకు పంచుతున్నామన్నారు.ఇదిలావుంటే రద బాధితులను ఆదుకునేందుకు సింగరేణి ఉద్యోగులు పెద్ద మనసుతో ముందుకొచ్చారు. సింగరేణి కార్మికులు తమ ఒకరోజు వేతనం రూ.10.25 కోట్లను తెలంగాణ సీఏ సహాయనిధికి విరాళంగా ఇచ్చారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, సింగరేణి సీఎండీ బలరాం, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌లు సెప్టెంబర్ 19న కలిసి అందజేశారు. దాంతోపాటు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సైతం రూ.2.50 లక్షలను వరద బాధితుల కోసం విరాళం అందించారని తెలిసిందే.

# కల్తీ నెయ్యి అంటూ బాబు కట్టుకథలు

దశాబ్దాలుగా లడ్డూ తయారీ విధానంలో ఒకే పక్రియ కొనసాగుతోందన్నారు.
100 రోజుల పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేకపోయారని.. వారి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి కొత్త వివాదాన్ని తెరమీదకు తీసుకువచ్చారని జగన్ ఆరోపించారు. లడ్డూ తయారీకి వాడే నెయ్యి కల్తీ అయ్యిందంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలు కట్టుకథ అని అన్నారు. చంద్రబాబు హయాంలోనూ క్వాలి÷ అవ్వని నెయ్యిని రిజెక్ట్ చేశారని జగన్ గుర్తు చేశారు. నెయ్యిలో జంతు కొవ్వు కలిపారని చెప్పడం న్యాయమేనా? అని ప్రశ్నించారు. శాంపిల్స్ క్వాలిపై అని రిపోర్ట్ వచ్చిన తరువాతే నెయ్యి ట్యాంకర్‌ను తిరుమలకు పంపిస్తారని జగన్ వివరించారు. ప్రతి విషయంలోనూ డైవర్షన్ పాలిటిక్సే కనిపిస్తున్నాయని కూటమి ప్రభుత్వం తీరుపై జగన్ విమర్శలు గుప్పించారు. ఆటవిక పాలనపై ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తే మదనపల్లి ÷ల్స్ దగ్ధం పేరుతో డైవర్షన్ చేశారని.. స్కాముల్లో తనను అరెస్ట్ చేశారంటూ ఐఏఎస్, ఐపీఎస్‌లను వేధిస్తున్నారని జగన్ ఆరోపించారు. ముంబై నుంచి హీరోయిన్‌ను తీసుకొచ్చి మరో డైవర్షన్‌కు తెర తీశారని జగన్ ఆరోపించారు. భగవంతుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం ఏంటని అన్నారు జగన్. లడ్డూ తయారీ చేసే నెయ్యిలో జంతువుల కొవ్వు అనేది కట్టుకథ అని అన్నారు. ఇంతటి నీచమైన పనిని ఎవరైనా చేస్తారా? అని ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రి ఇలా పచ్చి అబద్దాలు చెప్పడం ఏంటన్నారు. ప్రతి 6 నెలలకు ఓసారి నెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలుస్తారని.. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్షను ఎవరూ మార్చలేదన్నారు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని జగన్ స్పష్టం చేశారు. ఏళ్లుగా కొనసాగుతున్నట్లుగానే.. ఒకే విధానంలో లడ్డూ తయారీ సామాగ్రి కొనుగోలు పక్రియ జరుగుతుందన్నారు జగన్. నెయ్యి తెచ్చే ప్రతి ట్యాంకర్ గుర్తింపు సర్టిఫికెట్ తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ప్రతి ట్యాంకు శాంపిళ్లను మూడుసార్లు టెస్ట్ చేస్తారని.. మూడు టెస్టులు పాసైతేనే ఆ సామాగ్రిని టీటీడీ అనుమతిస్తుందని జగన్ చెప్పారు. చంద్రబాబు జరగనిది జరిగినట్లు అబద్దాలు చెబుతున్నారని జగన్ విమర్శించారు. జులై 12న శాంపిల్స్ తీసుకున్నారని.. అప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడే ఉన్నారు కదా? అని జగన్ ప్రశ్నించారు. జులై 17న ఎన్‌డీడీబీ నెయ్యి శాంపిల్స్ పంపించారని..ఎన్‌డీడీబీ ఆ రిపోర్ట్‌ను జులై 23న అందజేసిందన్నారు. మరి జులై 23న రిపోర్ట్ వస్తే ఇప్పుడు చంద్రబాబు మాట్లాడడం ఏంటని జగన్ అన్నారు.

# హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు

అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు.చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా హైడ్రాకు అధికారాలు ఇవ్వనుంది. ఇంకోవైపు ఎన్నికల హామీ మేరకు రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇచ్చే అంశంపై కూడా మంత్రివర్గం చర్చించింది. ఈ ఏడాది నుంచే సన్న వడ్లపై బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. దీంతోపాటు మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ ప్రభుత్వం నిర్ణించింది. కోఠీ మహిళా యూనివర్సిటీ పేరును చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాల యం, టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీనం చేయాలన్న నిర్ణయానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్‌అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో 12 మందితో కమిటీ ఏర్పాటు కానుంది. కమిటీ కన్వీనర్‌గా ఆర్‌అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉంటారు. పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్‌పీఎల్‌కు కూడా వర్తించనుంది. మనోహరా బాద్‌లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. 8 వైద్య కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం చేయనున్నారు. 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం లభించింది. ములుగు జిల్లా ఏటూరునాగారం ఫైర్ స్టేషన్‌కు 34 మంది సిబ్బంది మంజూరు చేసిటన్లు వెల్లడించారు. కోస్గి ఇంజినీరింగ్ కళాశాల, హకీంపేటలో జూనియర్ కళాశాల మంజూరు ఇచ్చారు. ఎస్ఎల్బీసీకి సంబంధించిన 4637 కోట్ల రూపాయల రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. సెప్టెంబర్ 2027 వరకు ఎస్ఎల్బీసీ పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభిస్తామన్నారు. ఎస్ఎల్బీసీ నుంచి ప్రతీ రోజు 4వేల క్యూసెక్కులు.. సంవత్సరానికి 30 టీఎంసీల నీళ్లు 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. ఎస్ఎల్బీసీ పనులు తాను ఇరిగేషన్ మంత్రిగా ఉండగా పూర్తి కావడం ఎంతో ఆత్మ సంతృప్తినిస్తుందన్నారు. కాళేశ్వరం మీద లక్ష కోట్లు ఖర్చు పెడితే లక్ష ఎకరాలకు నీళ్లు రాలేదు. కానీ ఎస్ఎల్బీసీ పనులకు 4 వేల కోట్లు ఖర్చు చేస్తే 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. 40 కిలోమీటర్ల పనుల్లో ఇంకా 9 కిలోమీటర్లు సొరంగం పూర్తి చేయాల్సి ఉందన్నారు. 20 నుంచి 30 నెలల్లో పనులు పూర్తి అవుతాయన్నారు. ఈ ఖరీఫ్ పంట నుంచే సన్న ధాన్యంకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. జనవరి నుంచి అన్ని రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. నల్గొండ జిల్లా ప్రజలకు మంచి రోజని.. కేసీఆర్ అసెంబ్లీలో ఎస్ఎల్బీసీ గురించి వ్యంగ్యంగా మాట్లాడారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఎ÷-లోరైడ్ కు శాశ్వత పరిష్కారం ఎస్ఎల్బీసీ అని వెల్లడించారు. గతంలోనే మేనిఫెస్టోలో ఎస్ఎల్బీసీ పూర్తి చేసి పొలాలకు నీళ్లు ఇస్తామని చెప్పామన్నారు. శ్రీశైలంలో డెడ్ స్టోరేజ్ ఉన్న గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వొచ్చన్నారు. 24 నెలల్లో పనులు పూర్తి చేసేలా కంపెనీ ప్రతినిధులతో మంత్రులు చర్చించారన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యేలా తనను అమెరికా పంపి సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించేలా చేశారన్నారు. మిషన్ భగీరథలో నల్గొండ జిల్లాలో 4 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు వ్యాపారాలు విస్తరించాలి

**మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ ప్రోత్సాహం**
**మహిళలు సమాజ సృష్టికర్తలన్న మంత్రి సీతక్క**
**ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆదుకుంటాం**
**తెలంగాణ పదో వార్షిక లీడర్‌షిప్ సదస్సు ప్రారంభం**
**మాదాపూర్ టెక్ మహీంద్రా క్యాంపస్‌లో కార్యక్రమం**

మహిళలు సమాజ సృష్టికర్తలు అని, వారిని చిన్నచూపు చూసే పరిస్థితి ఇంకా ఉండడం వల్లే వెనుకబడి ఉన్నారని మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మాదాపూర్ లోని టెక్ మహీంద్రా క్యాంపస్ లో సీ2 ఇండియన్ వుమెన్ నెట్‌వర్క్ తెలంగాణ 10వ వార్షిక లీడర్‌షిప్ సదస్సును సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నా పురుషులే గొప్ప అనే భావన ఉందని, అయితే మహిళలు తక్కువ అనే ఆలోచన నుండి బయటపడాలని చెప్పారు. తాను కష్టాన్ని నమ్ముకుని పనిచేసానని, అందుకే మూడు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రి స్థాయి వరకూ వచ్చానని అన్నారు.

ప్రశ్నించడం అలవర్చుకోవాలి

ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రశ్నించడం అలవర్చుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. పని చేసే చోట మహిళలకు భద్రత లేకపోతే ఇంకెక్కడ భద్రత ఉంటుందని ప్రశ్నించారు. ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే ప్రశ్నించడం నేర్చుకోవాలని తెలిపారు. మీకు ఎదురవుతున్న సవాళ్లను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారం కోసం చట్టాలు చేస్తామని చెప్పారు. పని ప్రాంతాల్లో మహిళల మీద వేధింపులను సహించేది లేదన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి

వ్యాపారాలు, వ్యాపారవేత్తలు పట్టణాలకే పరిమితం కాకూడదని, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని మంత్రి సీతక్క అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలు ఎదిగినప్పుడే సమాజంలో అంతరాలు తగ్గుతాయని చెప్పారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు దృష్టి సారిస్తున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలకు ఐటీని విస్తరిస్తున్నారని, సవాళ్లు ఎదురైనప్పుడు పారిపోకోకుండా, చాలెంజ్ గా తీసుకొని మహిళలు నిలదిక్కుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం

**తెలంగాణలో రుణమాఫీ చేయలేక పోతోంది**
**కర్నాటకలో వినాయకుడిని జీపెక్కించారు**
**టుక్డే..టుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోంది**
**మహారాష్ట్ర వార్ధాలో మోడీ ఘాటు విమర్శలు**



ముంబయి,సెప్టెంబర్20: కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శించారు.తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరుగుతోందని మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతికరమైన కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజకుటుంబమే అని ప్రధాని తీవ్రంగా మండిపడ్డారు.అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పుడున్నది గతంలోని కాంగ్రెస్ కాదని, ఆ పార్టీలో దేశభక్తి, స్ఫూర్తి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. గణపతి ఉత్సవాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని మోదీ పునరుద్ఘాటించారు. నేటి కాంగ్రెస్ గణపతి పూజను కూడా అసహ్యించుకుంటోంది. స్వాతంత్య్ర పోరాట సమయంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ నాయకత్వంలో దేశ ఐక్యతను పెంచడానికి గణపతి ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలు కలిసి పాల్గొంటారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వినాయకుడి విగ్రహాన్ని పోలీసు జీపులో ఎక్కించి, అవమానించిన ఘటన మీ అందరికీ తెలుసు. ప్రజలు పూజించిన దేవుని విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో బంధించారు. ఈ విషయంపై కాంగ్రెస్ మిత్రపక్షాలు కూడా మౌనంగా ఉండడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాబట్టి మనమంతా ఏకమై కాంగ్రెస్ చేస్తున్న పాపాలకు తగిన బుద్ధి చెప్పాలని మోదీ అన్నారు. నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి చచ్చిపోయి, ద్వేషం అనే దెయ్యం ప్రవేశించిందని మోదీ దుయ్యబట్టారు. కర్ణాటక, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి నెట్టేస్తోందని అన్నారు. విదేశాలకు వెళ్లి దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ భరతమాతను, దేశ సంస్కృతిని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి

**తక్షణ నివేదికకు ఆదేశించిన సిఎం చంద్రబాబు**

అమరావతి,సెప్టెంబర్20: తిరుమల కల్తీ లడ్డూ వివాదం రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతోంది. తిరుమల కల్తీ లడ్డూపై ప్రతిఒక్కరు తీవ్రంగా ఖండిస్తున్నారు. శ్రీవారి లడ్డూ తయారీలో అపవిత్ర పదార్థాలు వినియోగించిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారంపై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆందోళనలు, భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థ సారధితో పాటు ఉన్నతాధికారులతో తిరుమల అంశంపై సీఎం సమీక్షించారు. లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై వెంటనే సమగ్ర నివేదిక ఇవ్వాలని తితిదే ఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చించి చర్యలు తీసుకుంటామని సీఎం ప్రకటించారు.
భక్తుల విశ్వాసాలు, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని సీఎం చంద్రబాబు అన్నారు. ఇదిలావుంటే తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఆరా తీశారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని కోరారు.

# ఓటుకు నోటు కేసు...బదిలీ కుదరదు

విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పింది విదితమే. ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ సుప్రీకోర్ట్ ఇవాళ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్ట్ పేర్కొంది. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని ఈ సందర్భంగా హితబోధ చేసింది.

# రాగల మూడ్రోజులు తెలంగాణకు వర్షాలు

జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్ సహా పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.

# గల్ఫ్ కార్మికులకు భరోసా

హైదరాబాద్: ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగానే గల్ఫ్ కార్మికులకు భరోసా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కృతజ్ఞతలు తెలియజేసింది. సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రిని ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ డాక్టర్ బిఎం వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కలిసింది.

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతాయని చెప్పారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందించి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. సీఎంను కలిసిన వారిలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, గల్ఫ్ జేఏసీ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఇతర నేతలు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాసరావు, తోట ధర్మేందర్, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

# హైడ్రా బుల్‌డోజర్లకు పెరిగిన స్పీడ్

**సుచిత్రలో నాలా ఆక్రమణ కూల్చివేత**
**హుస్సేన్ సాగర్ ఆక్రమణలపై తదుపరి దృష్టి**
**హుస్సేన్ సాగర్ చుట్టూ కట్టడాలపై ఫిర్యాదులు**
**జలవిహార్ చట్టబద్ధంగానే ఉందన్న డైరెక్టర్**

హైదరాబాద్,సెప్టెంబర్20:
నగరంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను కంటోన్మెంట్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. రక్షణ శాఖ భూముల్లో నిర్మించినందునే వీటిని కూల్చివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంటోన్మెంట్ పరిధిలోని సుచిత్ర మార్గంలో నాలా ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తూ కొందరు దుకాణాలు నిర్మించారు. ఈ నిర్మాణాల వల్ల ట్రాపిక్‌కు ఇబ్బందవుతోందని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించు కోలేదు. దీంతో బుల్డోజర్లతో రంగంలోకి దిగిన అధికారులు దుకాణాలను నేలమట్టం చేశారు. కాగా, హైదరాబాద్ నగరంలో నాలాలు, చెరువులను ఎంతటివారు ఆక్రమించినా వదిలేది లేదని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేసిన విషయం తెలిసిందే. ఇదే బాటలో కంటోన్మెంట్ కూడా అక్రమ కొట్టడాలపై చర్యలు ప్రారంభించడం గమనార్హం. ఇదిలావుంటే హుస్సేన్ సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేశారని, జలవిహార్ వ్యర్థాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే అంటూ వస్తున్న ఆరోపణలపై జలవిహార్ డైరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జలవిహార్ పై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా తమకు 12.5 ఎకరాల స్థలానికి కేటాయించిందని.. అందులోనే వాటర్ పార్కును ఏర్పాటు చేశామని వెల్లడించారు. తమకు భూమిని కేటాయించిన తర్వాత కోర్టు కేసుతో ఆలస్యంగా 2007 నుంచి యాక్టివిటీ ప్రారంభించామని తెలిపారు. హెచ్ఎండీఏ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇక్కడ కార్యకాలపాలు జరుగుతుందని జలవిహార్ డైరెక్టర్ పేర్కొన్నారు. మా కంపెనీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కొంతమంది వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు.. ఇప్పుడు ఫిర్యాదు చేసిన వాళ్లకు కూడా పూర్తి వివరాలు తెలియకపోయి ఉండవచ్చు..
వారు కూడా వచ్చి ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలన చేసుకోవచ్చు.. హైడ్రా ప్రభుత్వ విభాగం కాబట్టి వారు వచ్చి ఎలాంటి పరిశీలనలు చేసినా మేము పూర్తిగా సహకరిస్తాం.. ఇక్కడ ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను హుస్సేన్ సాగర్‌లో కలపడం లేదు. సీవేజ్ ట్రీట్మెంట్ చేసి వాటర్ బోర్డ్ లైన్ లో కలుపుతున్నాం. చెత్తను కూడా సరైన పద్ధతిలో డిస్పోస్ చేస్తూ వాటన్నింటికీ ఫీజులు చెల్లిస్తున్నాం.. ఇక్కడ జరిగిన నిర్మాణాలు కూడా హెచ్ఎండీఏ అనుమతుల మేరకు మాత్రమే చేపట్టాం. ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు లేవు అన్ని సక్రమంగా చెల్లిస్తున్నాం. మొదటి దశలో ఐదేళ్లు ఆలస్యం అయిన అంశం మాత్రమే పెండింగ్లో ఉంది‘ అంటూ జలవిహార్ డైరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పష్టం చేశారు. మరోవైపు హుస్సేన్ సాగర్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా బుల్డోజర్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన థ్రిల్ సిటీ, జలవిహార్ పై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జలవిహార్‌ను కూల్చి వేయాలంటూ హైడ్రాకు సీపీఐ జాతీయ నేత, మాజీ ఎంపీ అజీజ్ పాషా ఫిర్యాదు చేశారు. హుస్సేన్‌సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టిన జలవిహార్ పై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్‌లు భారీగా వినిపిస్తున్నాయి. జలవిహార్ ఆక్రమణకు సంబంధించిన పూర్తి వివరాలను హైడ్రా కమిషనర్‌కు సీపీఐ నేతలు అందజేశారు. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టఎల్, బఫర్ జోన్ పరిధిలో 12.5 ఎకరాల్లో జలవిహార్ ఏర్పాటు అయ్యింది. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి జలవిహార్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించింది. 2007 లో జలవిహార్ ప్రారంభమైంది. జలవిహార్‌కు అప్పటి ప్రభుత్వం 30 ఏళ్ళు లీజ్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. జలవిహార్‌లో వాటర్ పార్క్, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. సందర్శకుల ద్వారా వచ్చే డబ్బులు, ఫంక్షన్ హాల్స్ ద్వారా కోట్ల రూపాయలను జలవిహార్ అర్జిస్తోంది. జలవిహార్ వ్యర్థాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే వెళతాయి. ఈ క్రమంలో జలవిహార్‌కు సంబంధించి ఫిర్యాదుల వెల్లువెత్తిన నేపథ్యంగా హైడ్రా తదుపరి టార్గెట్‌గా జలవిహారం నిలిచింది.

# మానసిక వికలాంగులకు తోడ్పాటునందించాలి

## మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి. నరహరి

**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్)**





సమాజంలో ఉన్నటువంటి మానసిక వికలాంగులకు మనవంతుగా తోడ్పాటునందిస్తూ ఇతరులకు స్ఫూర్తి నివ్వాలని మధ్యప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కమీషనర్ పరికిపండ్ల నరహరి సూచించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లో స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాలను శుక్రవారం నరహరి సందర్శించారు. పాఠశాల విద్యార్థులు పూల బొకే తో వారికి స్వాగతం పలికారు. వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి సహకారం తో పాఠశాలకు సంబందించిన సామాగ్రి కోసం అవసరమైన 30 వేల చెక్ ను పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ కు అందించారు. ఉద్యోగ రిత్యా మధ్యప్రదేశ్ లో విధులు నిర్వహిస్తున్న నరహరి పెద్దపెల్లి జిల్లా బసంత్ నగర్ వాస్తవ్యులు. పెద్దపెల్లి నుండి హైదరాబాద్ కు వెళ్తున్న క్రమంలో పాఠశాల ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరహరి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటుగా వేరే జిల్లాల్లో కూడా ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిజమైన సహాయార్థులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకొస్తున్న ఫౌండేషన్ కు సహాయ, సహకారాలు అందిస్తున్నవారికి అభినందనలు తెలిపారు. మానసిక వికలాంగులకు సేవలు చేయడమే కాకుండా వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తూ, సమాజానికి అవసరమయ్యేలా తీర్చిదిద్దేలా విధులు నిర్వహిస్తున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి వారికోసం ట్రస్ట్ ను ఏర్పాటు చేసి గొప్ప కార్యక్రమం చేస్తున్న నిర్వాహకులకు ధన్యవాదములు తెలిపారు. ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే ఫౌండేషన్ ద్వారా సహకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సిఈఓ తీట్ల రమేష్, మిట్టపెల్లి రాజేందర్, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి, బొంతల కళ్యాణ్ చంద్ర, శేఖర్, ఉమేశ్వర్, పరికిపండ్ల రామ్, తాజోద్దీన్, ఆసంపెల్లి నాగరాజు, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, దేవ వినోద్ రెడ్డి, సుమంత్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడిలో పంతుళ్లు డుమ్మా... విద్యార్థులుహాజరు ..

**అధికారుల నిర్లక్ష్యంమే దీనికి ప్రధాన కారణం**

**స్పందించని మండల విద్యాశాఖాధికారి**

**నిర్లక్ష్యం చేస్తున్న ఉపాధ్యాయులపై చర్య తీసుకోవాలి**




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్ )**

గంగారం మండలం లోని విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించాల్సిన ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు అవుతున్న సంఘటనలు ఏజెన్సీ ప్రాంతాలైన కొత్తగూడ, గంగారం మండలాల్లో పరిపాటిగా మారింది. తాజాగా చోటుచేసుకున్న ఘటన ఇందుకు బలం చేకూరుస్తుంది. గంగారం మండలం జంగాలపల్లి పరిధి కోయ గుంపు పాఠశాలల్లో దాదాపు 25 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాలలో విధులు నిర్వహించవలసిన ఉపాధ్యాయురాలు గురువారం విధులకు హాజరు కాలేదు. ఈ క్రమంలో పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు చేసేదేం లేక అక్కడే ఆడుతూ పాడుతూ గడిపారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం, పక్కనే మొక్కజొన్న, పొలాలు ఉండటంతో విషపు పురుగులు కుట్టే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలల్లో టీచర్ విధులకు గైర్హాజరు అయితే సంబంధిత కాంప్లెక్స్ హెచ్ఎం వేరే టీచర్ ని అక్కడికి పంపించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఓసీఆర్పీ ని వెళ్లాలని సూచించినప్పటికీ అలా వెళ్లి ఇలా రావడంతో పిల్లలు యథేచ్ఛగా పాఠశాల పరిసరాల్లో ఆడుతూ కనపడటంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అధికారుల నిర్లక్ష్యం దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ ఘటనపై మండల విద్యాశాఖ అధికారి వివరణ కోసం పలుమార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడం గమనార్హం.

మరోమారు ఇలా జరగకుండా చూసుకుంటాం: పెనుక వీరస్వామి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు

కోయ గుంపు పాఠశాలలో విధులు నిర్వహించాల్సిన ఉపాధ్యాయురాలు వ్యక్తిగత పనుల వలన ఈ రోజు సెలవు పెట్టింది. ప్రత్యామ్నాయంగా ఉపాధ్యాయులను పంపిద్దామంటే సరిపోయేలా ఉపాధ్యాయులు లేరు. ఓసీఆర్పీ ని కోయగూడెం వెళ్లమని చెప్పాను. కొంత సమయం మాత్రమే ఉండి వెళ్లిపోయాడని తెలిసింది. మరోమారు ఇలా జరగకుండా చూస్తాను బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్నారు దండు ప్రవీణ్ యువకుడు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన, గిరిజనేతరులకు విద్య అందని ద్రాక్ష అవుతుంది. ప్రభుత్వం కోట్లు వెచ్చించి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యం, ఉపాధ్యాయుల డుమ్మా కొడుతూ వారి బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ఉన్నత అధికారులు విశ్లేషణ చేసి ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందేలా చూసి నిర్లక్ష్యం చేస్తున్న ఉపాధ్యాయుల పై చర్య తీసుకోవాలి గ్రామస్తులు యువకులు కోరారు

# ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌కు పకడ్బందీ చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-స్వశక్తి మహిళా సంఘాల బ్యాంక్ లింకేజీ రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి**

**-ఎన్.పి.ఏ 1.5% లోపు ఉండే విధంగా చూసుకోవాలి**

**-ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -20 అక్షరం న్యూస్**



జిల్లాలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నిర్దేశించిన 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి మండలాల వారీగా పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన జిల్లాలో మొత్తం 8569 వ్యాపార యూనిట్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3791 యూనిట్ల ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాడి పశువులు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు, సోషల్ మొబిలైజేషన్ మొదలగు రంగాలలో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 2156 కుటీర పరిశ్రమలు, 6 ఆహార శుద్ధి కేంద్రాలు, 141 పౌల్ట్రీ యూనిట్లు, 4 పౌల్ట్రీ మదర్ యూనిట్లు, 1484 సోషల్ మొబిలైజేషన్ యూనిట్ల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అమ్మ క్యాంటీన్లు, మీసేవ కేంద్రాలు, పాడి పశువుల యూనిట్లు మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు. మహిళా సంఘాల ఎన్.పి.ఏ 1.5 శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవిందర్ రాథోడ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవికుమార్, డిపిఎం, ఏపిఎం లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కారం..

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ బ్యూరో/సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం పెండింగ్ ధరణి అర్జీలను స్పెషల్ డ్రైవ్ పద్ధతిలో పరిష్కరించడానికి జిల్లాలోని సమస్త రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమై యున్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 1వ తేది నాటికి జిల్లాలో సుమారుగా 10,400 దరాఖాస్తులు పెండింగ్ లో ఉంటే జులై, ఆగస్టు , సెప్టెంబర్ లో వచ్చిన దరఖాస్తులను కూడా కలుపుకుంటే మొత్తంగా సుమారుగా 14,000 దరఖాస్తులు వచ్చాయన్నారు. గడిచిన రెండున్నర నెలల్లో జులై, ఆగస్టు, సెప్టెంబర్ 20వ తేదీ వరకు సుమారుగా 10,000 దరఖాస్తులు పరిష్కరించబడినవన్నారు. ఇంకా మిగిలిన దరఖాస్తులను కూడా అతి త్వరలో పరిష్కరించడానికి జిల్లా రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తున్నదని వచ్చే వారం నుండి ప్రతి సోమవారం నాడు అన్ని తహశీల్దారు కార్యాలయాలలో , రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో కూడా ప్రజావాణి పెద్ద ఎత్తున నిర్వహించబడుతుంది, కావున ప్రజలందరూ భూమి, ధరణి సమస్యలు ఉంటె సంబందిత తహశీల్దారు లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో సోమవారం రోజున ప్రజావాణిలో సంబందిత కార్యాలయాలలో సంప్రదించగలని, దరఖాస్తుపై (7) పని దినములలో వ్రాత పూర్వకముగా మీకు సమాధానం ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## గోపనపల్లి లో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 20 అక్షరం ప్రతినిధి**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి గ్రామం లో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ, బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్ని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి గ్రామం వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు శేఖర్, సురేష్, రంగస్వామి,మురుగ, రాజు, పల్లపు చంద్రమౌళి, ప్రసాద్, శ్రీను, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గార్ల సిహెచ్‌సిలో వైద్య సిబ్బందిని నియమించాలి...

**సత్యనారాయణపురం విద్యుత్ సబ్ స్టేషన్ సేవలు పునరుద్ధరించాలి...**

**కోరం కనకయ్య ఇల్లందు ఎమ్మెల్యే...**



**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్20/అక్షరం న్యూస్...**



ఇల్లందు నియోజకవర్గం, గార్ల మండల కేంద్రంలోని సిహెచ్ సి లో పూర్తి స్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించి ప్రజలకు వైద్యసేవలు అందించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. వైద్య సమస్యలపై హైదరాబాద్ లో క్రిస్టియానో జెడ్ చొంగు ను ప్రభుత్వ కార్యదర్శి ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వం ను గార్ల సిహెచ్ సి ఆస్పత్రి వైద్య సిబ్బందిని నియమించాలని కోరుతూ తన కార్యాలయంలో విన్నవించారు. ఇంధన శాఖ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి ఐఏఎస్ డిరోనాల్డ్ రోజ్ ను తన కార్యాలయంలో కలిసి గార్ల మండల పరిధిలోని సత్యనారాయణపురం లో గల సబ్ స్టేషన్ సేవలను పునరుద్దరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య వినతిని స్పందించిన అధికారులు సత్వరమే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ లో ప్రత్యేక స్వచ్ఛత హి సేవ కార్యక్రమం








**జ్యోతి నగర్ సెప్టెంబర్ 20 పద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

స్వచ్ఛతా హీ సేవా -2024 కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కూరగాయల మార్కెట్లో వర్తకులతో కలసి చీపురు పట్టి నగర పాలక సంస్థ పర్యవేక్షక సిబ్బంది కూడా శుభ్రం చేశారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ సి సి , ఎన్ ఎస్ ఎస్ వలంటీర్లతో కలిసి ఆవరణ పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , కళాశాల ప్రిన్సిపల్ తో పాటు అధ్యాపకులు , విద్యార్థినీ విధ్యార్థులు పాల్గొన్నారు.


## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ ను సన్మానించిన సీనియర్ ఐఏఎస్ అధికారి, పరికిపండ్ల నరహరి

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియమితులైన బత్తుల శంకర్ ని,మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, శుక్రవారం,తన స్వగృహమైన బసంత్ నగర్ లోపూల బొకే అందించి, శాలువ కప్పి, ఘనంగా సన్మానించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్న,, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులను, సేవలను అభినందించారు, ఈ కార్యక్రమంలో గోదావరిఖని, సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఆర్, కిరణ్ రాజ్ కుమార్ పరికిపండ్ల,నరహరి ఐఏఎస్ , , పరికిపండ్ల రాము ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కురుమ పల్లి మాజీ సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్,కమిటీ సభ్యులు బొంకూరి మధు ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేందర్ , సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి దినేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు, ఆలయ ఫౌండేషన్ సభ్యులు, కోరే శంకర్ ,ఈర్ల శ్రీనివాస్, గాంధీ డిగ్రీ కాలేజీ లెక్చరర్, ఇంగ్లీష్ వెంకట్ కన్నం,తిరుపతి గణేష్ నేరువట్ల, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**సీనియర్, ఐఏఎస్, అధికారి,పరికిపండ్ల నరహరి కి సన్మానం**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, కార్యక్రమాలకు పూర్తి సహకారాన్ని, అందిస్తున్న,,మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి, పరికిపండ్ల నరహరిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు, పూల బోకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ రాష్ట్ర, జిల్లా నాయకులు , ఆలయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు,



# లడ్డూ కల్తీ..దోషులను ఉరితీయాల్సిందే !




తిరుమల అంటే కలియుగ వైకుంఠం..జీవితంలో ఒక్కసారయినా వెళ్లాలనుకునే వారు కోట్లాదిమంది ఉంటారు. ఇక నెలరోజులకోమారు వెళ్లేవారు కూడా ఉంటారు. ప్రత్యక్షదైవాన్ని చూసి తమ గోడు వెళ్లబోసుకునేవారు కోటానుకోట్ల మంది. తిరుమలలో స్వామి దర్శనం ఒక ఎత్తయితే..స్వామివారి ప్రసాదం మరో ఎత్తు. లడ్డూ ప్రసాదం తింటేనే స్వామి అనుగ్రహం కలిగిందన్న అనుభూతి పొందుతాడు. ఇలా లడ్డూ ఎన్నో ఏళ్లుగా భక్తుల జీవితంలో భాగమయ్యింది. లడ్డూను కించిత్ కూడా కిందపడకుండా తొక్కుళ్లలో పడకుండా పరమపవిత్రంగా చూస్తారు. స్వామి లడ్డూ కోసం నానా తంటాలు పడి సంపాదిస్తారు. మరో లడ్డూ కావాలంటూ కాళ్లావేళ్లా పడతారు. మంచి ఆవునెయ్యితో తయారు చేసినది కావడం వల్ల తిరుమల గిరులు లడ్డూ వాసనలు వెదజల్లుతాయి. తిరుమల వెళ్లి వచ్చిన వారు తమ ఇరుగుపొరుగు, బంధువులకు లడ్డూ అందచేయడం ఆనవాయితీ. అలాంటి లడ్డూ కల్తీ అయ్యిందన్న వార్త ఇప్పుడు భక్తుల గుండెలను దహించి వేస్తోంది. తిరుమల భక్తుల జీవితంలో పెనవేసుకున్న సెంటిమెంట్. దీనిని ఎవరూ కాదనలేరు. జంతువుల కొవ్వుతో చేసిందన్న వార్త రగిలించవేస్తోంది. నాన్ హిందువుల పెత్తనంలో తిరుమల బోర్డు భ్రష్టు పట్టిందనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. వైవి సుబ్బారెడ్డి కావచ్చు..భూమన కరుణాకర్ రెడ్డి కావచ్చు...ఇద్దరూ హిందూమతావలంబకులు కారు. కానీ ప్రభుత్వం తమదే కావడంతో జగన్ తన తాబేదార్లను టిటిడి ఛైర్మన్లుగా నియమించారు. నిజానికి తిరుమలలో అన్యమతస్థులకు స్థానం లేదు. అయినా జగన్ సాహసం చేసి ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు. చంద్రబాబు కావచ్చు..అంతకుముందు ఎన్టీఆర్ కావచ్చు...వారి కాలంలో ఇలా ఎప్పుడూ జరగలేదు. అందుకే కాసులకు కక్కుర్తిపడి అడ్డగోలుగా పేరూఊరులేని కంపెనీలకు నెయ్యి ఆర్డర్ ఇచ్చారు. దీంతో తిరుమల లడ్డూ కల్తీ జరిగిందన్న వార్త కోట్లాదిమంది భక్తుల గుండెలను రగిలించేస్తోంది. అంతేకాదు..శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం కల్తీ అంశం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. కోట్లాది మంది హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశం కావడంతో లడ్డూ ప్రత్యేకతలపై విస్తృత చర్చ జరుగుతోంది. శ్రీవారి లడ్డూ అత్యంత పవిత్రమైనది. లడ్డూకు ఓ ప్రత్యేకత ఉంది. ప్రపంచంలో మరెవరూ అలాంటి లడ్డూను తయారు చేయరు.. చేయలేరు కూడా. అంతటి మహిమ కూడా దీనికి ఉంది. తిరుమల లడ్డూకు 2014లో జీఐ స్టేటస్ వచ్చింది. జియో గ్రాఫికల్ ఐడెంటిఫికేన్ అంటే భౌగోళిక గుర్తింపు ప్రపంచ వాణిజ్య సంస్థ ఇస్తుంది. తమ సభ్యదేశాలు తమ దేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తులు, చేనేత కళలు, వస్తువులు, వంటలకు భౌగోళిక గుర్తింపు ఇచ్చేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. ఒక ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు సాధించిన వాటికి భౌగోళిక గుర్తింపు జారీ చేస్తారు. జీఐ గుర్తింపు పొందిన వస్తువులు, ఆహార పదార్థాలను ఆయా గుర్తింపు పొందిన సంస్థలు, వ్యక్తులు మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. ఇతరులు వినియోగిస్తే సివిల్, క్రిమినల్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకునే వెసులుబాటు ఉంటుంది. అందుకే తిరుమల లడ్డూను టీటీడీ తప్ప మరెవరూ తయారు చేసే అవకాశం లేదు. తిరుమల లడ్డూనూ తిరులకు వచ్చే ప్రతి భక్తుడు తన బంధుమిత్రుల కోసం.. కార్యాలయాల్లో సహచరుల కోసం తీసుకెళ్తూంటారు. అందుకే ప్రతి భక్తుడు సగటున నాలుగైదు లడ్డూలు తీసుకుంటాడు. ఇలా భక్తులు కొండపైకి యాభై, అరవై వేల మంది వచ్చినా రోజుకు మూడు లక్షల లడ్డూలను పోటులో తయారు చేస్తారు. వాటిని భక్తులకు పంపిణీ చేస్తారు. అందువల్ల పోటులో అత్యంత నిష్టతో తయారీదారులు పని చేస్తూంటారు. తిరుమలలో ఒక్క లడ్డూ టర్నోవరే దాదాపుగా ఐదు వందల కోట్ల వరకూ ఉంటుంది. దర్శనం చేసుకునే ప్రతి ఒక్కరికి ఉచిత లడ్డూ ఇస్తారు. తక్కువ ధరకు ఇస్తారు. అదనంగా కావాలంటే ఒక్కో లడ్డూకు రూ. యాభై చెల్లించాల్సి ఉంటుంది.

తిరుపతి లడ్డూ బరువు ఖచ్చితంగా 175 గ్రాములు ఉంటుంది. ఈ లడ్డూ నాణ్యతపై వయసు మళ్లిన వారు చెబుతారు. తిరుపతికి క్రమం తప్పకుండా వెళ్లేవారిలో చాలా మంది పెద్దలు లడ్డూ నాణ్యతపై ఎంతో గొప్పగా చెబుతారు. అయితే రానురాను నాణ్యత తగ్గిపోతుందని అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తూంటారు. ఇప్పుడు లడ్డూ నెయ్యిని ఏకంగా కల్తీగా తయారు చేస్తున్నారని తేలడంతో.. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించారన్న వార్తలుతెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. తరవాత ఇప్పుడు దేశమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఇది దహించివేస్తోంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న బటర్ ఆయిల్‌తో లడ్డూ ప్రసాదం తయారు చేశారని సంచలన ఆరోపణలు వచ్చాయి. తిరుమలలో మాజీ ఈవో ధర్మారెడ్డి వచ్చాకే నెయ్యి గోల్‌మాల్ జరిగిందని విమర్శలు వచ్చాయి. బటర్ ఆయిల్‌లో గేదె, ఆవు, జంతువుల నెయ్యి కలిసి ఉంటుంది. బటర్ ఆయిల్‌తో తిరుమల లడ్డు ప్రసాదం తయారు చేశారు. ఆవు నెయ్యి కాకపోవడంతో లడ్డు నాణ్యత పూర్తిగా తగ్గిపో యింది. కమీషన్ల కోసం కక్కుర్తిపడి, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు తిరుమల లడ్డూకు నెయ్యి సరఫరా చేసే సరఫరాదారుల్లో ఒకరు కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్టు టీటీడీ ఈ ఏడాది జూలైలో అధికారికంగా వెల్లడించింది. తిరుమల లడ్డూకు ప్రతీ రోజూ 300-500 లీటర్ల నెయ్యిని వినియోగిస్తుంది టీటీడీ. టీటీడీ మార్కెటింగ్ విభాగం ద్వారా నెయ్యిని కొనుగోలు చేస్తోంది. ప్రతి 6 నెలలకొకసారి టెండర్లు పిలిచి ఇ- ప్రోక్యూర్‌మెంట్ ద్వారా నెయ్యిని సమకూర్చుకుంటుంది. నెయ్యి నాణ్యతను పరీక్షించేందుకు ల్యాబ్ కూడా తిరుమలలోనే ఉంది. అయినా కల్తీ జరిగిందన్న అంశం భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. కమీషన్ల కోసం తక్కువ ధరకు నాసిరకం నెయ్యి కొనుగోలు చేస్తుందంటూ టీటీడీపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంవంపై నిజంగానే చర్చ జరగాలి. నిజాలు వెలికితీయాలి. ఇది జాతీయ సమస్యగా గుర్తించి దోషులను కఠినంగా శిక్షించాలి. కాదుకాదు..అవసరమైతే ఉరితీయాలి. దేవుడి వద్ద రాజకీయాలు చేసిన దగుల్బాజీలను ఉరితీయాల్సిందే.

# కాళేశ్వరంపై జస్టిస్ పీసీఘోష్ విచారణ

## ప్రభుత్వం నుంచి వివరాలు కోరిన కమిషన్

హైదరాబాద్,సెప్టెంబర్20: కాళేశ్వరంపై న్యాయ విచారణను జస్టిస్ పీసీఘోష్ కమిషన్ వేగవంతం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మంత్రివర్గం చేసిన తీర్మానాలతో సహా క్యాబినెట్ రూల్‌బుక్ అందజేయాలని ప్రభుత్వాన్ని కమిషన్ కోరినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టు క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేసిన ఇంజినీర్ల వివరాలను నీటిపారుదలశాఖ కోరింది. 2015 నుంచి ఇప్పటివరకు పనిచేసిన చీఫ్ ఇంజినీర్లు, ఎస్‌ఈలు, ఈఈ, డీఈఈ, ఏఈఈ, ఏఈల వివరాలను వెంటనే ఇవ్వాలని ఈఎన్‌సీ(పరిపాలన)కి సూచించింది. ఈ మేరకు నీటిపారుదలశాఖ అదనపు కార్యదర్శి ఎస్.శంకర్ ఆదేశాలు జారీ చేశారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక నేపథ్యంలో ఈ వివరాలు అడిగినట్లు తెలిసింది. కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీలో ఓ బ్లాక్ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీ నేపథ్యంలో ప్రభుత్వం న్యాయవిచారణకు ఆదేశించిన విషయం విదితమే. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్.. ఇందులో భాగస్వాములైన ఇంజినీర్లు, అధికారులను విచారించి అఫిడవిట్లు తీసుకుని, వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేపట్టారు. తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చి ల్యాబొరేటరీకి చెందిన ఆరుగురు అధికారులను శుక్రవారం క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. మరోవైపు కీలకమైన వివరాల సేకరణలో కమిషన్ నిమగ్నమైనట్లు తెలిసింది. డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పునరాకృతి ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టడంతో పాటు ప్రాణహిత ప్రాజెక్టును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పరిమితం చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి మంత్రివర్గం చేసిన తీర్మానాల వివరాలను కోరినట్లు తెలిసింది. దీంతోపాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పనులకు సంబంధించి కూడా తీర్మానాలను కోరినట్లు అత్యంత విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. అయితే దీనిపై తమకు సమాచారం లేదని నీటిపారుదలశాఖ వర్గాలు తెలిపాయి. మరోవైపు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తుది నివేదిక త్వరగా అందేలా చూడటంతో పాటు, గతంలో నీటిపారుదలశాఖ నుంచి కోరిన సమాచారం కూడా ఇవ్వాలని కమిషన్ కోరినట్లు తెలిసింది. జస్టిస్ ఘోష్ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాతో సమావేశమయ్యారు. నీటిపారుదలశాఖ నుంచి రావలసిన సమాచారం గురించి చర్చకు వచ్చినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రికార్డులను అందజేయాలని రెండు నెలల కిందట కమిషన్ కోరిందని, దీనిపై నీటిపారుదలశాఖ కార్యదర్శి ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు లేఖ రాసి సమాచారం ఇమ్మన్నట్లు సమాచారం అందింది తప్ప, కోరిన వివరాలు



ఇప్పటివరకు అందించలేదని కూడా కమిషన్ ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్లు తెలియవచ్చింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కు కూడా తాజాగా ఓ లేఖ రాసినట్లు సమాచారం. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల కూడా విచారణ పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని కోరగా ఇప్పటివరకు రాలేదని పేర్కొన్నట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి జరిగిన అక్రమాలు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఇలా అన్ని అంశాలపైన ఉన్న రికార్డులన్నీ అందజేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. విచారణలో భాగంగా సుమారు 65 మంది న్యాయవిచారణ కమిషన్ ఎదుట అఫిడవిట్లు దాఖలు చేశారు. ఇందులో ఇంజినీర్లతో పాటు ఐఏఎస్ అధికారులు, గుత్తేదారులు ఉన్నారు. మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్ కూడా ఇటీవల అఫిడవిట్ ఇచ్చినట్లు తెలిసింది. వీరందరినీ క్రాస్ ఎగ్జామినేషన్‌కు పిలవనున్నట్లు తెలిసింది. వీరు ఎక్కువమంది ఉన్న నేపథ్యంలో కమిషన్ ఓ న్యాయవాదిని కూడా నియమించుకొనే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం.

# కోదండరాం సర్ ఆత్మీయ సన్మాన మహోత్సవం

## అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోంది

## సభలో వెల్లడించిన ప్రొఫెసర్ కోదండరామ్

హైదరాబాద్,సెప్టెంబర్20:గత భారాస ప్రభుత్వ అరాచకాలతో విసిగిపోయిన ప్రజలు.. మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని శాసన మండలి సభ్యులు ఆచార్య కోదండరామ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లోని 1104 యూనియన్ ప్రధాన కార్యాలయంలో యూనియన్ ఆధ్వర్యంలో 'ఆచార్య కోదండరాం సర్ ఆత్మీయ సన్మాన మహోత్సవం' ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలబడటమే తన లక్ష్యమని, అందుకే ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నట్లు చెప్పారు. సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. సమస్యలు పరిష్కారం అయిన తర్వాత ఉద్యోగులు పనిచేయరనే భావన అధికారులలో ఉండకూడదన్నారు. అనేక ఆంక్షల తర్వాత ఇలా ప్రశాంతంగా సమస్యల గురించి మాట్లాడుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమస్యల కోసం మీ వెంటే ఉంటానని.. అందరం కలిసి సమష్టిగా రాష్టాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేద్దామన్నారు.

# లోయలోకి జారిపడ్డ బస్సు

## ముగ్గురు జవాన్ల మృతి

శ్రీనగర్,సెప్టెంబర్20: జమ్మూకశ్మీర్ లోని బుద్గాం జిల్లాలో శుక్రవారంనాడు ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. పుల్వామా నుంచి బుద్గాం వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తూ కింద నున్న లోయలోకి జారిపడటంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు సరిహద్దు భద్రతా దళ జవాన్లు మృతి చెందారు. మరో 26 మంది గాయపడ్డారు. రెండో విడత అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా బస్సులో వీరంతా వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు తెలిసింది. సమాచారం తెలిసిన వెంటనే రెస్క్యూ బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తున్నారు.

# 80 ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచారం

హైదరాబాద్,సెప్టెంబర్20: మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఓ వృద్ధురాలిపై అత్యాచారం జరిగిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగుచూసింది. మేడ్చల్ మండలం బండ మాదారం గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధురాలిపై అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు ఆ వృద్ధురాలిని వైద్య పరీక్షల నిమిత్తం 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి మరో ఇద్దరు యువకులు పరారీలో ఉండగా.. స్థానికులు ఓ వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. పరారీలో ఉన్న ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. అదే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మేడ్చల్ పోలీసులు తెలిపారు.

# సిఎం సహాయనిధికి పలువురు విరాళాలు అందచేత





హైదరాబాద్,సెప్టెంబర్20:వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఇబ్రహీంపట్నంనకు చెందిన శ్రీ ఇందు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ వెంకట్ రావు 10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేసారు.

వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి ఇరవై ఐదు లక్షల చెక్కును భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసారు. అలాగే వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిఆర్టి జ్యువెలర్స్ అధినేత జితేందర్ అందజేసారు.



# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

## హైడ్రాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం

## ధరణి, రుణమాఫీ తదితర అంవాలపైనా చర్చ

హైదరాబాద్,సెప్టెంబర్20:తెలంగాణ మంత్రివర్గ సమావేశం శనివారం సాయంత్రం జరుగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగున్న ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చకు రానున్నాయి. ముఖ్యంగా హైడ్రాకు సంబంధిం సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నది. హైడ్రా చట్టబద్ధతపై కేబినెట్‌లో మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. హైడ్రాపై వెంటనే ఆర్డినెన్స్ జారీ చేసే అవకాశం ఉంది.రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలకు ఉన్న విశేష అధికారాలు హైడ్రాకు ఇవ్వడంపై కేబినెట్ చర్చించనుంది. ఇకపై నోటీసుల నుంచి కూల్చివేతల వరకు హైడ్రాకు సర్వాధికారాలు ఇచ్చేలా కేబినెట్‌లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. హైడ్రాకు ప్రత్యేక పోలీస్ స్టేషన్, అధికారుల కేటాయింపు

పై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హైడ్రా బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అలాగే మరికొన్ని అంశాలపై కూడా కేబినెట్ చర్చించనుంది. ధరణి కమిటీ చేసిన 54 సిఫారసులపైనా చర్చించి, అమలుపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. బీసీ కులగణన పై చర్చ జరుగనుంది. పలు విశ్వవిద్యాలయాలకు కొత్త పేరు పెట్టడంపై కూడా మంత్రిమండలిలో చర్చించనున్నారు. హైదరాబాద్‌లోని తెలుగు యూనివర్సిటీకి ప్రముఖ కవి, రచయిత, పాత్రికేయుడు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు.. అలాగే ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేస్తున్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని సర్కార్ ఇప్పటికే నిర్ణయించింది. ఈ మూడింటికీ మంత్రివర్గం ఆమోదముద్ర వేయనుంది. కొత్తగా ఏర్పాటు చేయాలనుకుంటున్న 225 గ్రామ పంచాయతీలు, ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనంపైనా నేటి కేబినెట్‌లో చర్చించనున్నారు. అలాగే ఇటీవలి వరదలు,కేంద్ర సాయం తదితర అంశాలను కూడా చర్చించనున్నారు. ఇకపోతే రెండులక్షలకు పైగా ఉన్న రైతుల రుణాలపైనా ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# జానీ మాస్టర్‌కు 14 రోజుల రిమాండ్

## అత్యాచారం అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్ట్

## కోర్టు ఆదేశాలతో చంచల్‌గూడ జైలకు తరలింపు




హైదరాబాద్,సెప్టెంబర్20: జానీ మాస్టర్‌కు అక్టోబర్ 3 వరకు రిమాండ్ విధిస్తూ ఉప్పర్‌పల్లి కోర్ట్ తీర్పునిచ్చింది. మొత్తం 14 రోజులు రిమాండ్ విధిస్తున్నట్టు న్యాయస్థానం వెల్లడించింది. తన వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్న 21 ఏళ్ల యువతిపై జానీ మాస్టర్ అత్యాచారం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అతని రిమాండ్ రిపోర్టులో అత్యాచరం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలుస్తోంది. కోర్టు ఆదేశాలతో పోలీసులు ఆయనను చెంచలగూడ జైలుకు తరలించనున్నారని తెలుస్తోంది. జానీ మాస్టర్‌పై ఫోక్స్ యాక్ట్ కింద కేసు నమోదవడంతో రంగారెడ్డి జిల్లా కోర్టులో ఆయన తరఫు న్యాయవాది బెయిల్ పిటిషన్ వేయనున్నారని సమాచారం. జానీ మాస్టర్‌పై నమోదైన అత్యాచారం కేసులో దర్యాప్తు వేగం పుంజుకుంది. శుక్రవారం ఉదయం పోలీసులు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జాయ్ హాస్పిటల్లో వైద్య పరీక్షలు చేపించారు. అనంతరం ఆయనను రాజేంద్రనగర్ సీసీఎస్‌కు తరలించారు. అక్కడి నుంచి ఉప్పర్‌పల్లి కోర్టుకు తీసుకెళ్లి జడ్జి ముందు ప్రవేశపెట్టారు. గురువారం గోవాలో అరెస్ట్ చేసి హైదరాబాద్ తరలించారు. జానీని ప్రశ్నించేందుకు సమయం దొరక్కపోవడంతో పోలీసులు కస్టడీకి కోరే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. తన వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేసిన 21 ఏళ్ల యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డట్టు జానీ మాస్టర్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు ఆయనపై అత్యాచారం కేసు నమోదయింది. కేసు విషయం తెలుసుకొని ఆయన పరారయ్యారు. బెంగళూరు గుండా గోవా వెళ్లారు. రంగంలోకి దిగిన పోలీసులు గోవాలో ఉన్నట్టు ట్రాక్ చేసి అరెస్ట్ చేశారు. రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు గోవాలో గురువారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని.. హైదరాబాద్ తీసుకొచ్చారు. జానీ మాస్టర్‌పై ఈ నెల 15న రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో లైంగిక వేధింపులకు సంబంధించి జీరో ఎఫ్ఐఆర్ నమోదయింది. అదే రోజున నార్సింగ్ పోలీసులు మరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం బాధితురాలి వాంగ్మూలాన్ని సేకరించారు.

# లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు

## ఇది క్షమించరాని నేరం..సిబిఐ విచారణ జరగాలి

## కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



హైదరాబాద్,సెప్టెంబర్20: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇది క్షమించరాని నేరమని.. దీనిపై సీబీఐ దర్యాప్తు జరిపించాలన్నారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై దుమారం చెలరేగిన వేళ.. సీఎం చంద్రబాబుకు బండి సంజయ్ లేఖ రాశారు. ఈ వ్యవహారం శ్రీవారి భక్త కోటిని, యావత్ ప్రపంచంలోని హిందుల మనోభావాలను తీవ్రంగా కలచివేస్తోంది. తిరుమల పవిత్రతను దెబ్బతీశారని, అన్యమత ప్రచారం జరుగుతోందని గతంలో ఫిర్యాదులు వచ్చినా అప్పటి పాలకులు పట్టించుకోలేదు. ఎర్రచందనం కొల్లగొడుతూ ఏడు కొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని చెప్పినా స్పందించలేదు. జంతువుల కొవ్వును లడ్డూ ప్రసాదంలో వినియోగించారని మీరు చేసిన వ్యాఖ్యలతో కల్తీ నిజమేనని యావత్ హిందూ సమాజం భావిస్తోంది. ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించడం అత్యంత నీచం. దీన్ని హిందూ ధర్మంపై జరిగిన భారీ కుట్రగానే భావిస్తున్నాం. లడ్డూ ప్రాముఖ్యతను తగ్గించేందుకు తితిదేపై కోట్ల మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు ఈ కుట్ర చేశారు.. క్షమించరాని నేరానికి ఒడిగట్టారని అన్నారు. అన్య మతస్తులకు తితిదే పగ్గాలు అప్పగించడం, ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. ఉన్నత స్థాయి వ్యక్తుల ప్రమేయం లేనిదే ఏళ్ల తరబడి ఈ కల్తీ దందా జరిగే అవకాశం లేదు. సీబీఐతో విచారణ జరిపిస్తేనే సమగ్ర దర్యాప్తు జరిగి వాస్తవాలు నిగ్గు తేలే అవకాశముంది. ఈ విషయంలో అంతిమ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజకీయ ప్రయోజనాలను పూర్తిగా పక్కన పెట్టి హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. తక్షణమే సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోండని చంద్రబాబును బండి సంజయ్ కోరారు.

# నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత వ్యవహారం

## తెలంగాణ విద్యార్థులకు సుప్రీంలో ఊరట

హైదరాబాద్,సెప్టెంబర్20: నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది. హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కౌన్సెలింగ్ సమయం అతి తక్కువగా ఉండటంతో ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది.

స్థానికత వ్యవహారంపై హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ ఒక్కసారికి హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాదులు తెలిపారు. స్థానికతను నిర్ధరిస్తూ నాలుగు రాజ్యాంగ ధర్మాసనాల తీర్పులు ఉన్నాయని గుర్తు చేశారు. అన్ని తీర్పులు స్పష్టంగా ఉన్నా.. మళ్లీ కోర్టును ఆశ్రయించారన్నారు. ఆ వాదనతో విద్యార్థుల తరఫు న్యాయవాది విభేదించారు. కేవలం రెండు, మూడేళ్లు చదువుల కోసం రాష్ట్రానికి దూరంగా ఉంటే స్థానికతను దూరం చేయకూడదని వాదించారు. మెరిట్స్‌లోకి వెళ్లేంత సమయం ఇప్పుడు లేదని.. రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం చెప్పాలని సీజేఐ సూచించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పందిస్తూ విద్యార్థుల భవిష్యత్, ప్రస్తుత సమయాభావం కారణంగా కౌన్సెలింగ్‌కు అనుమతించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి విచారణకు ప్రతివాదులందరికీ ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినందున హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు నీట్ కౌన్సెలింగ్‌కు హారయ్యేందుకు అవకాశం కల్పిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలన నడుస్తుంది...





**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 20 (అక్షరంన్యూస్)**
కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ దేశంలోనే అతిపెద్ద పార్టీగా విస్తరించిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు దేశ ప్రజలను

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినసంక్షేమ పథకాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయి..**
**బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి**
**బిజెపి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన.... సుధాకర్ రెడ్డి**

ఆకర్షిస్తున్నాయి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదులో దూసుకుపోతుందని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి పార్టీ అతి పెద్ద పార్టీగా విస్తరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలన నడుస్తుందని వారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. బిజెపి పార్టీలో కుటుంబ పాలన లేదు సామాన్య కార్యకర్తను సైతం పార్టీ గుర్తింపునిస్తుంది బిజెపి పార్టీలో చేరేందుకు యువత ముందుకు రావాలి తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముంపు గురైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి వరద బాధితులను ఆదుకునేందుకు కేంద్రం సహాయం అందిస్తుంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ తయారు చేసే విధానంలో అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ వైరా నియోజవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ నాయక్, నున్న రవికుమార్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు దిద్దిపూడి కార్తీక్, కిసాన్ యువమోర్చా ప్రధాన కార్యదర్శి చింతనిప్పు రామారావు, ఇజ్జగాని మురళీకృష్ణ, ఓర్సు శీను, సంధ్య, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 సివిల్ డీజీఎం గా రాజేంద్ర కుమార్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్**
ఆర్జీ-3 సివిల్ డీజీఎం గా బి. రాజేంద్ర కుమార్ ను నియమిస్తూ శుక్రవారం యజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇక్కడ పనిచేసిన డీజీఎం పివిఎన్ పద్మరాజు పదవీ విరమణ పొందగా, ఆయన స్థానంలో ఇక్కడే పని చేస్తున్న డీ.వై.ఎస్ఈ పెద్దడ.రాజేంద్రప్రసాద్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా ఇక్కడికి కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న డి జి ఎం రాజేంద్ర కుమార్ ను బదిలీ చేశారు.సివిల్ ఎస్.ఈ బానోత్ రాము ను శ్రీరాంపూర్ డివిజన్ నుండి మందమర్రి డివిజన్ కు,ఈ ఈ సాయినాథ్ సిండేను ఆర్జీ-3 డివిజన్ నుండి కొత్తగూడెం జీఎం సివిల్ కార్యాలయానికి, ఏఈ బైరి క్రాంతిని కొత్తగూడెం లోని సివిల్ డిపార్ట్ మెంట్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండల పోలంపల్లి గ్రామానికి చెందిన దొబ్బల కుమార్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. పోలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 కుమార్ తో కలిసి చదువుకున్న పదవ తరగతి తోటి విద్యార్థులు శుక్రవారం అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకున్నారు.తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు కుమార్ అకాల మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు.తోటి మిత్రులు చలించిపోయి వాట్సాప్ వేదికగా ఒకరి కొకరు చర్చించుకుని తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని జమచేసి. జమచేసిన 11,000 రూపాయలను కుమార్ కుటుంబ సభ్యులకు అందజేసి స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ బ్యాచ్ లో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాము సాయం చేసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజు, లక్ష్మణ్, అజుముద్దీన్ పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ ను సన్మానించిన సీనియర్ ఐఏఎస్ అధికారి, పరికిపండ్ల నరహరి,



**రామగిరి( పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్'**
ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియమితులైన బత్తుల శంకర్ ని,మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, శుక్రవారం,తన స్వగృహమైన బసంత్ నగర్ లోపూల బొకే అందించి, శాలువ కప్పి, ఘనంగా సన్మానించారు, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్న,, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులను, సేవలను అభినందించారు, ఈ కార్యక్రమంలో గోదావరిఖని, సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఆర్, కిరణ్ రాజ్ కుమార్ పరికిపండ్ల,నరహరి ఐఏఎస్ సోదరులు, పరికిపండ్ల రాము ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కురుమ పల్లి మాజీ సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్,కమిటీ సభ్యులు బొంకూరి మధు ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేందర్ , సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి దినేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు, ఆలయ ఫౌండేషన్ సభ్యులు, కోరే శంకర్ ,ఈర్ల శ్రీనివాస్, గాంధీ డిగ్రీ కాలేజీ లెక్చరర్, ఇంగ్లీష్ వెంకట్ కన్నం,తిరుపతి గణేష్ నేరువట్ల, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రోషమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ దంపతులు..





**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 20 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు మాతృమూర్తి రోషమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ దంపతులు హాజరై ఆమె మృతదేహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ, అన్నారు గూడెం మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, దుండేటి వీరారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వరరావు కేవీ, మారెళ్ల మల్లిఖార్జున్ రావు, దగ్గుల రఘుపతి రెడ్డి, తుమ్మలపల్లి రమేష్, రాయల రాము, దీవెల కృష్ణయ్య, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మా సమస్యలు పరిష్కరించండి

### ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన పంచాయతీ కార్యదర్శులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్):**
పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, గ్రామ పంచాయితీలో నిధుల కొరతతో గ్రామంలో రోజు వారి కార్యక్రమాలకు పంచాయితీ కార్యదర్శుల జీతం నుంచి చెల్లించే పరిస్థితి నెలకొందని పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఎంపీడీవో వీరేశం ను కలిశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ నిధుల విడుదలకు చొరవ చూపాలని ఎంపిడిఒ వీరేశం, ఎంపిఒ నాగరాజులకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శుల మండల అధ్యక్షులు జంగం పూర్ణచందర్ మాట్లాడుతూ గ్రామాల్లో రానున్న బతుకమ్మ, దసరా ఉత్సవాల నిర్వహణ పంచాయితీ కార్యదర్శులకు మోయలేని భారంగా మారనుందని, తక్షణమే నిధుల విడుదలకు నివేదికలు పంపాలని కోరినట్లు తెలిపారు. ఇప్పటికే ఖర్చు చేసిన డబ్బులకు చెక్కులు సుమారు పది నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని, పెండింగ్ బిల్లు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి నిధులు లేక వేతనాలు చెల్లించలేక, పారిశుద్ధ్య పనులు, ట్రాక్టర్ డీజిల్ తదితర పనుల నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రస్తుతం గ్రామాలలో స్వచ్ఛతా హి సేవ, స్వచ్ఛధనం పచ్చదనం వంటి కార్యక్రమాలు, రానున్న ముఖ్యమైన పండుగలు బతుకమ్మ, దసరా పండుగలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సురేందర్, మధు, వినయ్, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పీఎస్ఆర్ ట్రస్ట్ వరద సాయం..



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 20 (అక్షరంన్యూస్)**
ఖమ్మం రూరల్ : ప్రభుత్వ సాయానికి తోడు తమ వంతు సాయం కూడా అందించాలని సదుద్దేశ్యంతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి చెందిన పీఎస్ఆర్ చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన వరద సాయం శుక్రవారమూ కొనసాగింది. ఖమ్మం రూరల్ మండలం శ్రీరాం నగర్, ఎదులాపురం గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి రూ.5000 చొప్పున ఆర్థికసాయంతో పాటు నిత్యవసరాలను సుమారు 45 కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు, పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, చారి, రాజు, భుజంగరావు, రమేష్, శేషు రెడ్డి, సీపీఐ నాయకులు వెంపటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ఆర్యవైశ్యులకు సహాయం అందించటమే వాసవి ట్రస్ట్ ధ్యేయం

### ట్రస్టు ద్వారా సహాయం కోసం పేద ఆర్యవైశ్యుల నుండి ధరఖాస్తులకు ఆహ్వానం అధ్యక్షులు: సి.హెచ్. దేవిప్రసాద్

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ సెప్టెంబర్.20/ అక్షరం న్యూస్**
ట్రస్టు ద్వారా విద్యా, వివాహాలకు సహాయం కోరకు పేద ఆర్యవైశ్యుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు శ్రీ వాసవి ఆర్యవైశ్య విద్యా-వివాహ సహాయ ట్రస్ట్ అధ్యక్షులు సి.హెచ్. దేవిప్రసాద్ శుక్రవారం నాడోక ప్రకటనలో పిలుపునిచ్చారు. పేద ఆర్యవైశ్యులకు సహాయం అందించటమే ట్రస్ట్ ధ్యేయమని, పేద ఆర్యవైశ్యుల విద్యా, వివాహమునకు సహాయం అందించే సదుద్దేశంతో 2012లో ట్రస్ట్ను ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు సుమారు 290 మందికి విద్యార్థుల విద్యకు, 15 మంది మహిళల వివాహ నిమిత్తం సుమారు రూ. 15 లక్షలకు పైగా ఆర్థిక సహాయం అందించటం జరిగిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా విద్యా, వివాహముకు సహాయం అందించుటకు పేద ఆర్యవైశ్యుల నుండి ధరఖాస్తులు కోరుతున్నామని, పాల్వంచ, కొత్తగూడెం, చంద్రుగొండ, ములకలపల్లి, దమ్మపేట, బూర్గంపహాడ్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద విద్యార్థులు 2024 సెప్టెంబర్- 20 నుండి సెప్టెంబర్-30 లోపు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు ఈ సెల్ నెం.9848183504, 9848723131, 9848071423, 9440991682 లను సంప్రదించాలని సూచించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**కొడకండ్ల,సెప్టెంబర్20(అక్షరం న్యూస్):జనగామ జిల్లా**
కొడకండ్ల మండలంలోని రామ వరం, రంగాపురం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుంబాల లక్ష్మణ్ జీ,కుందూరు పురుషోత్తం రెడ్డి గత కొద్ది రోజుల క్రితం మరణించగా శుక్రవారం రోజున వారి ఇంటికి వెళ్ళి వారి చిత్ర పటాలకు పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సిగ్నల్ లైట్స్ వెలిగేలా చర్యలు తీసుకోవాలి.

## ....ఎం రామాచారి

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్, ఎఫ్ సి ఐ కార్నర్లో సిగ్నల్ లైట్స్ తరచుగా వెలగడం లేదని సిపిఎం ఎన్ టి పి సి కార్యదర్శి ఎం రామాచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు..ఉదయం పూట ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్ ,సింగరేణి,డ్యూటీలకు వెళ్ళే వారు,స్కూల్ , కాలేజ్ వెళ్ళే విద్యార్థులు,అలాగే వ్యాపార వర్గాలు , ఆటో, ట్రాలీ,భారీ వాహనాలతో రోజూ రద్దీగా ఉండే సెంటర్లు,ఇక ఆదివారం మార్కెట్ రోజు బాద చెప్పనలవి కాదు.అప్పుడప్పుడు వెలుగే లైట్లు కూడా ట్రాఫిక్ పోలిక్ వారు వచ్చి ఆన్ చేస్తేనే వెలుగుతాయి.ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అని బిక్కు,బిక్కు మంటూ రోడ్డు దాటే పరిస్థితి.కావున సిగ్నల్ లైట్స్ ప్రతి రోజు వేలిగేలా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని,ప్రమాదాలు జరగకుండా ఉంటాయని మున్సిపల్ అధికారులను కోరారు. %రి

## గ్రామీణ ఉపాధి హామీ ప్రణాళిక

## తయారు చేయుటకు ప్రత్యేక శిక్షణ.

**ఉపాధి హామీ లోని కుటుంబాలకు ప్రతిరోజు పని కల్పించుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి. చిన్న ఓబులేష్.**



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్ )**

నాగర్ కర్నూల్ జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025-26 సంవత్సరంకు సంబంధించి ప్రణాళికలు తయారు చేయుటకు గాను నాగర్ కర్నూల్ మరియు కొల్లాపూర్ నియోజకవర్గంకు సంబందించిన మండల స్థాయి సిబ్బందికి ఏ.పి.ఓ,ఈ.సి ,టి.ఏ లకు 2 రోజులు అవగాహనా , శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నాగర్ కర్నూల్ మండల ప్రజా పరిషత్ హాల్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చిన్న ఓబులేష్ ప్రారంభించారు. ఈశిక్షణ కార్యక్రమం లో ప్రణాళిక తయారీ,గ్రామం లో ఉపాధిపతకంలో పనిచేసే ప్రతి కుటుంబనికి పని కల్పంచేందుకు కావలసిన పనులు,గ్రామానికి మరియు అగ్రామ రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించే విధానాన్ని వివరించారు.ఈశిక్షణ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కోటేశ్వర్ శిక్షకులు అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్,చంద్రసిధార్థ, రాజేశ్వరి,రాజేష్ కుమార్, మోహన్ కృష్ణ,క్రాంతి, నాగర్ కర్నూల్,కొల్లాపూర్ మండలల ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్‌ను

## 15 పతకాలతో గెలుపొందిన...భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో హైదరాబాద్ ,ఉస్మానియా యూనివర్శిటీ స్టేడియం లో ఈ నెల 19 మరియు 20 వ తేదీలలో జరిగిన పదవ రాష్ట్ర జానియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు 30 మంది పాల్గొని మొత్తం 15 పతకాలు గెలుపొందారు. ఇందులో 9 బంగారు పతకాలు, 5 రజిత పతకాలు ,1 కాంశ్య పతకాలు, అంతేకాక 59 పాయింట్లు తో ఓవరాల్ చంపియన్షిప్ మరియు బాలికల 14 ,16 - 20 సంవస్త్రలా విభగాల లో చంపియన్షిప్ సాధించరాని భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు.ఈ సందర్భముగా పతకాలు గెలుపొందిన క్రీడాకారులును, చీఫ్ కోచ్ పి. నాగేందర్ ,కోచ్ లు ఎం.నరేశ్ ,డి.మల్లికార్జునరావు ,జన్ను గిరిప్రసాద ,ఎం.కృష్ణ లను భద్రాద్రి కొత్తగుడెం జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి , జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెశిడెంట్ గొట్టపు రాధాకృష్ణ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి రాజెందర్ ప్రసాద లు అభినందించారు. విజేతల వివరాలు భద్రచలం కు చెందిన ఎస్ కె. అఫ్రీన్ జవెలిన్ త్రో బంగారు పతకం, సిహెచ్ .వేదశ్రీ కిడ్స్ జవెలిన్, ట్రైయాతలాన్ లో రెండు బంగరు పతకలు ,ఎం.శ్రీ విద్య దొర 80 మీటర్ల హర్డిల్స్ లో బంగారు పతకం , కొత్తగుడెం కు చెందిన జరుపుల దీక్షిత్ షాట్ పుట్ బంగారు పతకమ, ఎం.పవన్ ,హై జంపు లో బంగారు పతకం , ఏ. వందన డిస్కస్ త్రొ లో బంగరు పతకం ,ఎం.సంగీత త్రీ కిలోమీటర్ల రేస్ వాకింగ్ లో బంగరు పతకం , పీ .కరుణ హై జంపు లో బంగారు పతకం , పాల్వంచ కు చెందిన ఎం.టబు 800 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం మరియు 1500 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం ,పీ .ఉషారాణి 5 కిలొమీటర్ల పరుగుపందెం లో రజిత పతకం ,కొత్తగుడెం కు చెందిన ఎం.సింధు 400 మీటర్ల హర్డిల్స్ లో రజిత పతకం ,ఎం.ఇందు 3000 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం భద్రచలం కు చెందిన టి .శ్రీ తేజ 100 మీటర్ల హర్డిల్స్ లో రజిత పతకం గెలుపొందేరని మహిధర్ తెలిపారు .

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తూ

## సమాజంలో మంచి గుర్తింపు పొందాలి ...

### వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 20 (అక్షరంన్యూస్)**



వైరా మండల కేంద్రంలో ని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో వైరా మండలస్థాయి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల స్కూల్స్ గేమ్స్ ను మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జైపాల్ మున్సిపల్ కమిషనర్ వేణు ఎంఈఓ వెంకటేశ్వర్లు క్రీడల పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం జరిగిన సభలో జైపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలని కోరారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం దృఢత్వం కలిగి ఉంటారని అన్నారు. మండల స్థాయిలో జరిగే క్రీడల్లో మంచి ర్యాంకులు సాధించి జిల్లా రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణు, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సమత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# రాకాసి తండా వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ..



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 20 (అక్షరంన్యూస్)**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామం పూర్తిగా వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్యులైన గ్రామస్తులకు రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 గవర్నర్ కే శరత్ చౌదరి సహకారంతో సహకారంతో రోటరీ క్లబ్ చైర్మన్ కందుల కొండలరావు ఆధ్వర్యంలో రాకాసి తండా వరద నిత్యవసర సరుకులు వెయ్యి రూపాయల విలువ గలిగిన వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం తహసిల్దార్ పీవీ రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాతో పాటు ఆంధ్రాలో అనేక కుటుంబాలు వరద తాకిడికి నిరాశ్రేణి వారందరికీ తెలంగాణలో 25 లక్షల రూపాయల వ్యయంతో మరియు ఆంధ్రప్రదేశ్ లో 20 లక్షల రూపాయలు వేయంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో రాకాసి తండా గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలుసుకొని 78 కుటుంబాలకు నిత్యం వాడే వస్తువులు పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. రాకాసి తండా ప్రజలు ధైర్యంగా ఉండాలని వారి ఆదుకోవడానికి వ్యాపారస్తులు ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థలు ఎన్నారైలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఖమ్మం రోడ్డు రోటరీ క్లబ్ చైర్మన్ కందుల కొండలరావు స్వచ్ఛంద సేవకులు ఏట్కూరి ఉపేందర్ మాజీ అధ్యక్షులు రామకృష్ణ ఉపాధ్యక్షులు జే వెంకటరెడ్డి రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ కి సుధాకర్ ఇంజమ్ యాకూబ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్‌లో ఘనంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు...

**మెదక్, బ్యూరో, హత్నూర, సెప్టెంబర్, 20( అక్షరం న్యూస్):**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని వివిధ గ్రామాలు దౌల్తాబాద్ హత్నూర గురువారం మిలాద్-ఉన్-నబి పర్వదినం సందర్భంగా ముస్లిం మైనారిటీలు యువకులు ర్యాలీ నిర్వహించారు దౌల్తాబాద్ లో మజీద్ దగ్గర నుంచి చౌరస్తా వరకు ర్యాలీగా నిర్వహించారు మహమ్మద్ ప్రవర్తన జన్మదిన వేడుకలు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు హత్నూరలో ప్రధాన విధులు ర్యాలీగా వెళుతూ వివిధ గ్రామాలలో శాంతియుతంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా హత్నూర పోలీసులు గట్టి పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం మైనారిటీ యువకులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ ఎడమ కాలువ గండ్లు సత్వరమే పూడ్చి సాగు నీరు విడుదల చేయాలి...

**ఎండిపోతున్న పంటలను కాపాడాలి... తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా ...కలెక్టర్ కు వినతి ..**

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 20 (అక్షరంన్యూస్)**






ఖమ్మం:- అతి భారీ వర్షాల మూలంగా సెప్టెంబర్ ఒకటో తేదీన పాలేరు రిజర్వాయర్ క్రింది భాగంలో సాగర్ ఎడమ కాలువకు పడిన భారీ గండ్లు సకాలంలో మరమ్మత్తులు చేపట్టి సాగు నీరు అందించడం లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఖమ్మం జిల్లాలో 2.5 లక్షల ఎకరాల ఆయకట్టులో పంటలు ఎండిపోయే ప్రమాదం దాపురించిందని వెంటనే మరమ్మతులు పూర్తి చేసి సాగునీరు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాగర్ కాలువ గండ్లు తక్షణమే పూడ్చి సాగునీరు విడుదల చేయాలని, అతి భారీ వర్షాలకు దెబ్బతిన్న ఆహార పంటలకు ఎకరాకు 25000, వాణిజ్య పంటలకు 25000 వేల రూపాయలు అదనంగా సాగు భూమి వరద తో కోతకు గురైన , ఇసుక మేటలు వేసిన ఎకరాకు 50000 వేల రూపాయలు పరిహారం అందించాలి అని డిమాండ్ చేస్తూ రైతులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా చింత నిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు ఉన్న సకాలంలో గండ్లు మరమ్మత్తులు చేపట్టలేదని అన్నారు. మంత్రులు బహిరంగంగా ఇరిగేషన్ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని దాని వల్ల రైతులకు జరిగిన నష్టం తిరిగి రాదు , ప్రభుత్వం మరమ్మతులు కు ఆదేశించిన సకాలంలో పనులు ప్రారంభం చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఖమ్మం జిల్లాలో వైరా, మధిర సత్తుపల్లి నియోజకవర్గాల పరిధిలో పంటలకు గోదావరి జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు సాగర్ ఆయకట్టు పరిధిలో పాలేరు పాత కాల్వ, సాగర్ ఎడమ కాలువ తేడా తెలియకుండా రైతులను మభ్య పెట్టే ప్రకటనలు చేయడం సరికాదని అన్నారు, సత్తుపల్లి నియోజకవర్గం లో జూన్ మాసంలో వరి పంట వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం వలన ఇప్పటికే 90 రోజులు దాటి పొట్ట దశలో ఉండి భారీ నష్టం జరుగుతుందని ఎకరాకు 25 నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు పంటలు కళ్ళముందు ఎండిపోతా ఉంటే దిక్కుతోచని పరిస్థితుల్లో సాగునీరు కోసం ఎదురుచూస్తున్నారని తక్షణమే మరమ్మత్తులు పూర్తిచేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు, విద్యుత్ ట్రాన్స్ఫారాలు సకాలంలో మరమ్మతులు చేపట్టి వ్యవసాయ విద్యుత్ ఆటంకం లేకుండా సర్ఫంచి చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదిరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వరదల్లో నష్టపోయిన రైతులకు నేటికీ పరిహారం అందించలేదని అన్నారు. పెసర పంట తప్ప ఇతర పంటలను పరిహారం జాబితాలో చేర్చలేదని జిల్లావ్యాప్తంగా వాగులు వంకలు సమీపంలో దెబ్బతిన్న పత్తి వరి పంటలను పరిహారం జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, వాసిరెడ్డి ప్రసాద్, దగ్గి కృష్ణ, రచ్చా నరిసింహారావు,తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్ ,కొల్లేటి ఉపేందర్, కూచిపూడి మధు, అయినాల రామలింగేశ్వర రావు, శీలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్ రావు, పారుపల్లి శ్రీనాథ్, కొత్తా సీతారామయ్య, ఎర్రబోయిన గోవింద్, కళ్యాణపు కృష్ణయ్య, రాచబంటి బద్రిన్న, యనమద్ది రామకృష్ణ, చింత నిప్పు నరసింహారావు,మాదపాటి రామారావు, ఎస్ కె బాబు, నర్సింహారావు దుగ్గిన్ని అజయ్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి వినతి....సాగునీరు విడుదల చేయాలని పంట నష్టపరిహారం చెల్లించాలని విద్యుత్ ట్రాన్ఫార్వాలా రీప్లేస్మెంట్ వెంటనే చేయాలని తదితర డిమాండ్లతో రైతు సంఘం బృందం రైతులతో కలిసి వినతిపత్రం అందించింది సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సకాలంలో నిర్వహించేందుకు రోజువారి పర్యవేక్షణ చేస్తామని మిగతా సమస్యలు పరిష్కారం కోసం రైతులు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# నయబజార్ పాఠశాలను అన్ని విధాలా

# అభివృద్ధి చేస్తాం... తుమ్మల యుగంధర్

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 20 (అక్షరంన్యూస్)**



ఖమ్మం స్థానిక నయాబజార్ పాఠశాలలో తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యంలో జరిగిన వరద బాధిత విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు వరదల్లో పూర్తి స్థాయిలో దెబ్బతిన్న కంప్యూటర్ల స్థానంలో కొత్త కంప్యూటర్లను పంపిణీ చేసే కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ఇటీవల వరదల కారణంగా దెబ్బతిన్న నయాబజార్ పాఠశాలను జిల్లాకే తలమానికంగా తీర్చి దిద్దుతామని,పాఠశాల ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామని,సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని,కూలిన ప్రహరీ గోడను వెంటనే నిర్మిస్తామని హామి ఇచ్చారు...అంతేకాకుండా వరద బాధిత విద్యార్థులకు అండగా వుంటానని,ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువే పరమావధి కావాలని,నీట్, ఐఐటి లాంటి పోటీ పరీక్షల్లో సత్తాచాటుకుని, సీట్లు సాధించి, కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలని ఆకాంక్షించారు....ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ వసతి గృహంలో వుంటున్న రెండు వందల యాభైమంది పెద్ద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుధారాణి, కళాశాల ప్రిన్సిపల్ కె.రామారావు, కార్పొరేటర్ రఫీదా ముస్తాప,నాళం సతీష్, తమ్మిశెట్టి పరుశురాం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ సభ్యులు




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), సెప్టెంబరు 20, అక్షరం న్యూస్.**

పూర్వ జిల్లా గవర్నర్లు హన్మండ్ల, రాజిరెడ్డి,అనంతుల శివప్రసాద్ ల పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మునిసిపల్ పరిధిలోని పూసాల గ్రామ శివసాయి ఇండస్ట్రీస్ ఆవరణలో క్లబ్ సభ్యులు కొబ్బరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ అందరూ తమ బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, సురక్షితమైన పర్యావరణాన్ని అందించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, కోశాధికారి పూసాల సాంబమూర్తి సభ్యులు చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్ కుమార్, పల్ల అనిల్ కుమార్, ఆడేపు పాండు రంగ, పల్ల శరత్ కుమార్, దేవల్ల నరేందర్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలలో రక్త పరీక్షలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -20(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న కే జి బీ వీ పాఠశాల లో మండల వైద్య అధికారిని గీతాంజలి ఆధ్వర్యంలో పాఠశాలలోని 70మంది విద్యార్థినిలకు హిమోగ్లోబిన్ శాతాన్ని తనిఖీ చేశారు మూడు రక్తహీనత కేసులను కనుగొని చికిత్స అందచేశారు ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి 9 కంటే ఎక్కువ రక్త శాతాన్ని కలిగి ఉండాలని, ఆరోగ్యవంతులు13. 5 నుండి 17 శాతం వరకు హిమోగ్లోబిన్ కలిగి ఉండాలి. 9 కంటే తక్కువ రక్తహీనతను సూచిస్తూ ఉంటే. పౌష్టికాహారం తీసుకొని రక్తహీనతకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శ్రీలత ఏ ఎన్ ఎం కొల్లూరి రేణుక, సూపర్ వైజర్ ఎల్లగొండమ్మా, ఆశ వర్కర్లు సరోజన, రేణుక,దేవిక, ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు



## అనారోగ్య కారణంతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -20(అక్షరం న్యూస్ )**

అనారోగ్య కారణాలతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ముస్తాబాద్ మండలంలోని చీకోడ్ గ్రామం లో చోటుచేసుకుంది ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ తెలిపిన వివరాల ప్రకారం యాడరాపు రాజేశం (72)అను వ్యక్తి గత కొన్ని రోజులు గా మూర్ఛ (పిట్స్ )వ్యాధితో బాధపడుతూ పిచ్చిగా ప్రవర్తిస్తు ఇంట్లో ఎవరు లేని సమయం లో ఉరి వేసుకొని మృతి చెందదని తెలిపారు మృతుడి భార్య యాడరాపు కళావతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు మృతుడి కి నలుగురు కుమార్తె లు ఉన్నట్లు ఎస్ ఐ గణేష్ తెలిపారు

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన పోచమ్మ యూత్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -20(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని వడ్డెర కాలనీలో ఇటీవల మరణించిన వేముల మల్లేశం అనే వ్యక్తి అప్పుల బాధతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకుని మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పోచమ్మ యూత్ సభ్యులు పరామర్శించారు. వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందచేశారు వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని,. ఇంకెవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని పోచమ్మ యూత్ సభ్యులు కోరరు . మండలం లో నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్లు ఉంటే పోచమ్మ యూత్ కు తెలియజేస్తే అలాంటి కుటుంబాలకు ముందుకు వచ్చి సాయం చేస్తామనితెలిపారు . ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పోచమ్మ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకుల ముఖ్య సమావేశం

### గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్ ప్రతినిధి**



గచ్చిబౌలి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశము గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఉదయం 10.30 గంటలకు నుండి నిర్వహించబడును సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కొమిరిశెట్టి సాయి బాబా ఒక ప్రకటనలో తెలిపారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల పెంపుదలకై చొరవ చేయండి

## -సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలకు ఎంపీలకు సిఐటియు లేఖ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్:**

సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచేందుకు లాభాల వాటా ను ఇప్పించేందుకు, ఇతర సమస్యల పరిష్కారానికి సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీలు , ప్రజాప్రతినిధులు చొరవ చేయాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం ( ఎస్ సి కే ఎస్ - సీఐటీయూ ) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బిమదు లు డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ తరపున వారికి లేఖ రాశారు.సింగరేణి సంస్థ లాభాలు గడించడంలో అభివృద్ధిని సాధించడంలో కాంట్రాక్ట్ కార్మికుల పాత్ర వున్నది. కాంట్రాక్టు కార్మికుల యొక్క రక్తాన్ని సింగరేణి యాజమాన్యం లాభాల రూపంలో జేబులో వేసుకుంటున్నది. సంస్థ అభివృద్ధికి , లాభాలకు మూలమైన కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచడంలో సమస్యలు పరిష్కరించడంలో 2022 సెప్టెంబర్ లో జరిగిన ఒప్పందాన్ని అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని వారు లేఖలో వివరించారు. కోల్ ఇండియాలో రోజుకు 1242/రూపాయలు చెల్లిస్తుండగా సింగరేణిలో మాత్రం కేవలం 522 /- రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని ఫలితంగా ప్రతి సింగరేణి కాంటాక్ట్ కార్మికుడు రోజుకు 720 /- రూపాయలు నెలకు 18720 /- రూపాయలు నష్టపోతున్నాడని వారు లేఖలో పేర్కొన్నారు. గత అసెంబ్లి, పార్లమెంట్ మరియు సింగరేణి గుర్తింపు ఎన్నికల సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచుతామని సింగరేణి ప్రాంత ప్రజా ప్రతినిధులు హామి ఇచ్చారు. తాము అదికారంలోకి వస్తే నెలరోజులలో కోలిండియా వేతనాలు అమలు చేస్తామని రామగుండంలో ప్రకటించారు. గోదవరిఖని , భూపాలపల్లి , ఇల్లందులలో నిర్వహించిన ఎన్నికల సభల సందర్భంగా నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు గత టిఆర్ఎస్ ప్రభుత్వంచేసిన అన్యాయం గురించి ప్రస్తావించారు. తాము అధికారంలోకి వస్తె కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని వారి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నిర్వహించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా సింగరేణి కాంటాక్టు కార్మికులకు అతితక్కువ వేతనాలు చెల్లిస్తున్న విషయాన్ని కాంట్రాక్టు కార్మికులు వారి దృష్టికి తీసుకొచ్చారు. ఉప ముఖ్యమంత్రి, ఇందనశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 2023 డిశంబర్ లో నిర్వహించిన సింగరేణి మెదటి సమీక్షా సమావేశం లోనే సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఇతర సమస్యలపై చర్చ జరిపి వేతనాలు పెంచాల్సిన అవసరం వున్నదని ప్రకటించారు. 2024 ఫిబ్రవరి 25న కొత్తగూడెంలో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం సందర్భంగాను తిరిగి దానిని పునరుద్ఘాటించారు. నాటి నుండి సింగరేణి కాంట్రాక్టు కార్మికులు వేతనాల పెరుగుదలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం అశతో ఎదురు చూస్తున్నారు. ఈ కాలంలో ప్రజా ప్రతినిదులందరికి అనేక వినతిపత్రాలు ఇచ్చియున్నాము. వందాలాది మంది కాట్రాక్టు కార్మికులు స్వయంగా హైదరాబాద్ వచ్చి ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి లోను వాందలాది దరాఖాస్తులు ఇచ్చియున్నారు. 2024 ఫిబ్రవరి 28న స్టేట్ లేబర్ కమీషనర్ కి జి.ఒ 22ను అమలు చేయాలని, వేతనాలు పెంచాలని సమారు 2500 దరఖాస్తులు ఇచ్చారు. కోల్ బెల్ట్ పర్యటనకు వచ్చిన ప్రతి ప్రజాప్రతినిదికి కాంట్రాక్టు కార్మికులు వినతి పత్రాలు ఇస్తూనే వున్నారు. సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిదులు అంతాకలిసి అనేక సందర్బాలలో సింగరేణి గురించి చర్చించారు. సింగరేణి అధికారులతో కలిసి సింగరేణి కార్యక్రమాలలో పాల్గోన్నారు. పర్మినెంట్ కార్మికులసమస్యలు , నిరుద్యోగులకు సహాయం తదతరములు ప్రకటించారు. కాని నేటికి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచలేదు. దానిపై ప్రకటన కూడా చేయలేదు. పైగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచే జిఒ 22 ను గెజిట్ చేయకుండా దానిని పక్కన పెట్టి వేతనాలు తగ్గించే జి.ఒ 94 ను రాష్ట్ర ప్రభుత్వం తెచ్చింది. ఆగస్ట్ 31న ఉప ముఖ్యమంత్రి కోల్ బెల్ట్ పర్యటన సందర్భంగా ఆశతో ఎదురుచూసిన కాంట్రాక్టు కార్మికులకు నిరాశే ఎద్దుటంది. కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం కూడా నేటికి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఏమిచేయలేదు. మరోపక్క సింగరేణి సాధించిన లాభాలలో కార్మికుల వాటా ప్రకటించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దం అవుతుంది. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ,రక్తం లేకుండా సింగరేణికి లాభాలు లేవు. ఒకరకంగా కాంట్రాక్టు కార్మికుల రక్తాన్నే సింగరేణి యాజమాన్యం లాభాల రూపంలో జెబులో వేసుకుంటుంది. ఈనేపద్యంలో ఇప్పటికైనా తమరు అందరూ స్పందిచాలని కోరుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే లాభాల వాట కాంట్రాక్టు కార్మికులకు కూడ ప్రకటింప చేయాలని కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచేవదుకు మరియు ఇతర సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు సింగరేణి ప్రాంత ప్రజా ప్రతినిధులను కోరడం జరిగింది.

# శివ కేశవ ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎల్సాని దేవయ్య

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -20(అక్షరం న్యూస్ )**



ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ శివ కేశవ ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎల్సాని దేవయ్య , వైస్‌చైర్మన్‌గా కొల్లూరి నర్సింలు. కోశాధికారి గా ఆగుల్ల రాజేశం లు నియమితులయ్యారు. శుక్రవారం జరిగిన ఆలయ కమిటీ సమావేశంలో చైర్మన్,ఓటింగ్ ద్వారా వైస్ చైర్మన్ పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ పదవి ఈసారి ఆసక్తికరంగా మారింది బరిలో ఎల్సాని దేవయ్య, ఓరుగంటి తిరుపతి, బద్ది పడిగే ప్రతాప్ రెడ్డి, బాలసాని శ్రీనివాస్, మీడిదొడ్డి దేవేందర్ లు ,ఐదుగురు నిలవడంతో గ్రామస్తులు ఏకగ్రీవం కోసం కృషి చేసినప్పటికీ సాధ్యపడలేదు ముందుగా గ్రామస్తులు 45 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. డైరెక్టర్లు తో ఓటింగ్ నిర్వహించడం తో మెజార్టీ ఓట్లు ఎల్సాని దేవయ్యకు రావడం తో చేర్మెన్ గా , ఎన్నికయారు. వరుసగా మూడు సార్లు చేర్మెన్ గా ఎన్నిక కావడం తో గ్రామస్తులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఆలయ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఆయనకు ఇచ్చిన పదవిని కట్టుబడి పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం టపాకాయలు వేలం వేశారు కొబ్బరికాయలు, మంచినీటి శుద్ధ జలం, బ్రెడ్ వేలం పాటకు ముందుకు రాకపోవడంతో ఆదివారం కు వాయిదా వేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

# డా.విజేందర్ రావు,గుడివాడ రామ లక్ష్మణులు పేర్లు బస్తీలకు పెట్టాలి


## -పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో వారి విగ్రహాలు ఏర్పాటు చేస్తాం...-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్...




**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్ :**

పట్టణంలో ఇటీవల మృతిచెందిన అర్థో డాక్టర్ విజేందర్ రావు,నిస్వార్థ కార్మిక,రాజకీయ నాయకులు గుడివాడ రామ లక్ష్మణులు పేర్లు బస్తీలకు పెట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే రెండవ అత్యంత పేరు గాంచిన చండీఘర్ యూనివర్సిటీలో ఎంఎస్ ఆర్థో పట్టా పొంది కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు విశేష సేవలు అందించి, ప్రైవేట్ ఆసుపత్రి ద్వారా ఎంతోమందికి మెరుగైన వైద్యం అందించాడమే కాకుండా రోటరీ క్లబ్ ద్వారా దివ్యాంగులకు కృత్అరిమవయవాలు ఉచితంగా,కుట్టుమిషన్లు,చదువుకునే విద్యర్థులకు బల్లలు,కుర్చీలు ఉచితంగా అందించడమే కాకుండా రామచంద్ర కాలేజ్ కి అదనపు కోర్సులు తీసుకురావడంలో విశేష కృషి చేశారని,అదేవిధంగా గుడివాడ రామ లక్ష్మణులు సింగరేణి కార్మికుడిగా,కార్మిక సంఘ నాయకుడిగా,రాజకీయ నాయకుడిగా,ముఖ్యమంత్రితో వ్యక్తిగతంగా మాట్లాడే చనువు ఉన్న ఏరోజు కూడా తన స్వప్రయోజనాల కోసం పని చేయకుండా 13 సంవత్సరాలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడుగా నిజాయితీ గల నాయకుడిగా ఎంఎల్ఏ గా అవకాశం వచ్చినా కులం మూలంగా ఎంఎల్ఏ గా పోటీచేసే అవకాశం కోల్పోయిన పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడిన వ్యకి అని కొనియాడారు. భవిష్యత్తు తరాల వారికి వీరు చేసిన కృషి,సేవా తెలియజేయాల్సిన భాధ్యత నేటి పాలకులకు ఉందని ఇటువంటి మహొన్నతుల చరిత్ర కనుమరుగు కాకుండా ఉండాలంటే పట్టణంలోని సన్యాసి బస్తీకి...గుడివాడ రామ లక్ష్మణులు వారి బస్తీ అని,విజేందర్ గారి ఇంటి పరిసరాల్లో డా.విజేందర్ రావు గారి బస్తీలని ఏర్పాటు చేయాలని అదేవిదంగా పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో వీరి విగ్రహాలను అన్ని రాజకీయ,కుల సంఘాలను,స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని వీరి విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,దాసరి జైసింగ్, నౌతన్, మురళి తదితరులు పాల్గొన్నారు

# ముంపు బాధిత విద్యార్థులకు యస్.బి.ఐ.టి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ..





**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 20 (అక్షరంన్యూస్)**

ఇటీవల ఖమ్మం నందు వచ్చిన వరదలలో సర్వం కోల్పోయిన విద్యార్థులకు తమ వంతు భాధ్యతగా పుస్తకాలను పంపిణీ చేసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రకృతి వైపరిత్యాలు విద్యకు ఆటంకం కాకూడదనే సదుద్దేశంతో తమ కళాశాల విద్యార్థుల సహకారంతో స్థానిక జలగం నగర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశామని కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు 'సామ్సన్' యస్.బి.ఐ.టి. చైర్మన్ గుండాల కృష్ణ కి మరియు విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాధాలు తెలుపుతూ ఇబ్బందులలో ఉన్న తమ విద్యార్థులను ఆదుకోవడము ఎంతో అభినందనీయమని ఆయన తెలిపారు. తమ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గత వారం అన్నధానం నిత్యవసర సరుకుల వితరణ మరియు పలు పాఠశాలలో పుస్తకాల పంపిణీ చేపట్టామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తిలిపారు. తమ విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గుండాల ప్రవీణ్, అధ్యాపకులు లక్ష్మీపతి తమకు సహకరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి, ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలి...

### గర్భిణీ స్త్రీలు లింగ నిర్ధారణ, అబార్షన్ కోసం అర్హత లేని వైద్యుల వద్దకు వెళ్లి ప్రాణాలకు ప్రమాదం తెచ్చుకోవద్దు...
### డాక్టర్ మురళీధర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి...

**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్20/అక్షరం న్యూస్...**
లింగ నిర్ధారణ, బాలికల పట్ల వివక్షత, ఎం టీ పి చట్టం గురించి ఇతర ప్రభుత్వ విభాగాలు మరియు స్వచ్ఛంధ సంస్థలతో కలసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ ఆదేశించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఐడిఓ సి వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన గర్భస్థ పూర్వ మరియు పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 పై జిల్లా స్థాయి అడ్వైజరి కమిటీ సమావేశంలో డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ,గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం, లింగ నిర్ధారణ కోసం, అబార్షన్ కోసం అర్హత లేని వైద్యుల వద్దకు వెళ్లి తమ ప్రాణాలకు ప్రమాదం కొని తెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు.ఎం టీ పి చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితులలో అర్హులైన వారికి అబార్షన్ కి గుర్తింపు పొందిన ఆసుపత్రులలో అవకాశం కల్పించిందన్నారు. జిల్లాలో గుర్తింపు లేని, అర్హత లేని వ్యక్తులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, ఎం టీ పి కిట్స్ ద్వారా అబార్షన్ కు ప్రయత్నించడం, అటువంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని ఎవరైనా అప్పటికే అమ్మాయిలను కలిగి ఉండి తిరిగి పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేయాలని పిహెచ్సి సిబ్బంది తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలను పర్యవేక్షించాలి అన్నారు. అడ్వైజరీ కమిటీ సభ్యులు జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలలో ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్ర స్థాయి సిబ్బందితో తరుచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098 లేదా డయల్ 100 కి తెలియచేయాలన్నారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం మాట్లాడుతూ, ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రతి నెల 5 తేదీ లోపల ఫామ్ ఎఫ్ ప్రతులను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యలయంలో సమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ సుధీర్ రెడ్డి,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జగదీశ్వర్, సి డి పి ఓ శిరీష, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, ప్రభుత్వ ప్లీడరు వెంకటస్వామి ,జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె. ప్రసాద్, కే. వి. రాజు , రామకృష్ణ ,అరుణ్ తదితరుల పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులుగా కృష్ణవేణి కరస్పాండెంట్ ప్రిన్సిపల్ ఎంపిక



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామం లాంటి గ్రామీణ ప్రాంతం లో 2012 లో పాఠశాల స్థాపించి ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు మాములు ఫిజులతో కార్పోరేట్ విద్యను అందిస్తూ, ఎంతో మంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతూ , ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న పాఠశాల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ల సేవలు గుర్తించి డైమండ్ అచీవ్మెంట్ అవార్డు, ఎక్సలెన్స్ అవార్డు కి ఎంపిక చేసినట్లు సెమ్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ కన్వీనర్ అరకాల రామచంద్ర రెడ్డి ప్రకటించారు. ఇట్టి అవార్డులను శుక్రవారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆవరణలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ల ను అవార్డులతో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టీ ర్ స్ ఎం స్ అధ్యక్షులు అదర్ సండే. సమ్మా రావు పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెమ్స్ ఒలింపియాడ్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన కృష్ణవేణి విద్యార్థులు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్ :**
సెమ్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ తరపున ప్రతి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా పిల్లలకి ఒలింపియాడ్ పరీక్షలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. గత సంవత్సరం 2023-24లో జరిగిన సెమ్స్ ఒలింపియాడ్ పరీక్షల ఫలితాలు ఆగష్టు నెల చివరివారంలో విడుదల చేశారు. ఇట్టి ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి లో 1,2,3,8 ర్యాంకులు సాధించిన పులి రేవర్షిణి, కొలిపాక కృష్ణ మనోహర్, ఆకుల రితిక, మిట్ట సాయి వర్షిత లు సాధించారు. వీరితో పాటు 12 మంది విద్యార్థులు జోనల్ లెవల్ ర్యాంకులు సాధించారు. ఇట్టి విద్యార్థిని, విద్యార్థులను సెమ్స్ ఒలింపియాడ్ కన్వీనర్ శ్రీ అరకాల రామ చంద్రారెడ్డి గారు, పాఠశాల కరస్పాండెంట్ శ్రీ చందుపట్ల తిరుపతి రెడ్డి గారు, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ,టీ ర్ స్ ఎం ఏ అధ్యక్షులు సమ్మారావు మరియు డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి లు ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమము లో ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిడిగొండ పీఏసీఎస్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

**- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన రైతులు**





**జనగామ జిల్లా /రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 20:**
రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.2 లక్షల రుణమాఫీ అర్హులైన రైతులకు పీఏసీఎస్ పాలకవర్గం తప్పిదంతో ఇప్పటికి అందకపోవడంతో ఆగ్రహించిన రైతులు మండలంలోని నిడిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. సొసైటీలో కొందరు రైతులు అప్పులు తీసుకొని చెల్లించిన.. చెల్లించనట్లు..మరి కొందరు రైతులు అప్పులు తీసుకోకున్న తీసుకున్నట్లు.. సొసైటీ పాలకవర్గంతో పాటు సిబ్బంది నిర్లక్ష్యంర్యాకాంతో రుణమాఫీకి అర్హులైన సొసైటీలోని 554 మంది రైతులకు రూ.2.55 కోట్లు రుణమాఫీ కావాల్సి ఉండగా, ఇప్పటి వరకు కేవలం ఇద్దరు రైతులకు మాత్రమే రూ.87 వేల రణమాఫీ అయింది. దీంతో ఆగ్రహించిన రైతులు పీఏసీఎస్ కార్యాలయం మందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం రైతులు కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని పీఏసీఎస్ లో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి రైతులకు నష్టం కలిగించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకవాలని కోరుతూ ర ణమాఫీ కాని రైతులు కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ కు వినతి పత్రం సమర్పించారు కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## చేతి వృత్తుల అభ్యర్థులను ప్రోత్సహిస్తున్న మోడీ ప్రభుత్వం




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్**
భారత ప్రధాని నరేంద్ర మోడీ గత సంవత్సరం సెప్టెంబర్ 20వ తారీకు రోజు ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి విశ్వకర్మ యోజన పథకం వార్షికోత్సవ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శాంతినగర్ ట్రైనింగ్ సెంటర్లో శుక్రవారం రోజున భారతదేశం అంతట ప్రధాని నరేంద్ర మోడీ లైవ్ టెలికాస్ట్ ద్వారా అభ్యర్థులతో ముఖాముఖిగా మాట్లాడడం జరిగింది నరేంద్ర మోడీ అభ్యర్థులతో మాట్లాడుతూ దాదాపుగా చేతివృత్తుల నైపుణ్యం ఉన్న అభ్యర్థులతో మాట్లాడుతూ వారికి కావలసినటువంటి పనిముట్లుగానే ట్రైనింగ్ నేర్చుకున్న సర్టిఫికెట్స్ బ్యాంకర్లకు మొదటి విడుదల లక్ష రూపాయలు రెండో విడత రెండు లక్షల రూపాయలు మూడో విడత మూడు లక్షల రూపాయలతో వారి యొక్క జీవన విధానం మెరుగుపరుచుకుంటూ తయారైనటువంటి వస్తువులను మార్కెట్లో డెవలప్ చేస్తూ రావాలని ఆకాంక్షిస్తూ ఏదైతే ప్రభుత్వం ఆదేశించినటువంటి గైడెన్స్ ప్రకారం బ్యాంకర్స్ అభ్యర్థులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ యొక్క సందర్భంలో పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ నాయకులు అదేవిధంగా విశ్వకర్మ యువజన సంఘాల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు పల్లె సదానందం వెల్లంపల్లి శ్రీనివాసరావు పెంద్యాల కుమార్ బండ కరుణాకర్ రాజం శ్రీనివాస్ వెంకటేష్ చందర్ వేరు ఆ ట్రైనింగ్ సెంటర్ లో ఉన్నటువంటి అధ్యాపకులకు సంపత్ చారి అదేవిధంగా నరేష్ కు మిగతా స్టాప్ కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది అదే విధంగా ట్రైనింగ్ అభ్యర్థులకు ట్రైనింగ్ అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలు కూడా అందజేయడం జరిగింది

## నిరుద్యోగులకు అండగా నిలిచిన వారిని ఆదరించండి

**- ప్రసన్న హరి కృష్ణ కుమార్.**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), సెప్టెంబరు 20, అక్షరం న్యూస్.**
నిరుద్యోగులకు అండగా నిలిచి, ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం సంఘర్షణ చేసే వారిని ఆదరించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరి కృష్ణ కుమార్ అన్నారు.శుక్రవారం పట్టణం లోని ప్రభుత్వ జూనియర్, కళాశాల,తో పాటు హైస్కూల్ లలో అధ్యాపకుల తో సమావేశం నిర్వహించారు. ఈనెల 30 నుంచి ఆన్ లైన్ లో పట్టభద్రులు నమోదు చేసుకోవచ్చని, తెలిపారు. మార్చిలో పట్టభద్రుల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, 2021 సంవత్సరం లోపు డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి రాజకీయ అభ్యర్థులకు కాకుండా నిరుద్యోగుల పట్ల అవగాహన ఉండడంతో పాటు జాబ్ క్యాలెండర్ లో ఉద్యోగాలు ఏర్పాటు చేసే లా ప్రభుత్వాన్ని ఒప్పించ గల సత్తా ఉన్న అభ్యర్థినే ఎన్నుకోవాలని సూచించారు.అసిస్టెంట్ ప్రొఫెసర్ గా తాను ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిస్థాయిలో, ప్రజా సేవ కై అందుబాటు లో ఉంటానని తెలిపారు. తనకు అండగా నిలిచి గెలిపించాలని లెక్చరర్ ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్, స్టూడెంట్ జే.ఏ.సీ. జిల్లా కోకన్వీనర్ సుర శ్యామ్, లయోలా రామ్ నారాయణ, రవీందర్, రాజేష్, నరేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అధికార దుర్వినియోగం జరిగితే సహించేది లేదు....

**-బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కటకం గణేష్ కుమార్**



**భద్రాద్రికొత్తగూడెం,పినపాక,సెప్టెంబర్20(అక్షరంన్యూస్):**
పినపాక మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల వైస్ ప్రెసిడెంట్ కటకం గణేష్ కుమార్ శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామ పంచాయతి వార్డుల వారి ఓటర్ల జాబితా లో మార్పులు , చేర్పులకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీచేసింది. మార్పుల చేర్పుల విషయంలో మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలకు మండలాధికారులు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినప్పటికీ అధికార పార్టీకి చెందిన కొంతమంది చోటా మోటా నాయకులు తోగ్గూడెం పంచాయతీ లో తమ అధికార దర్పం ప్రదర్శిస్తున్నారు. ఉన్న వార్డులను పునర్వ్యవస్థీకరణ చేయాలని 100 నుండి 150 పేర్లు వాళ్ళే వ్రాసుకొని వార్డులను మార్పు చేయాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. మార్పు ,చేర్పులకు చివరి గడువు సెప్టెంబర్ 21 కావడంతో ఎలాగైనా తమకు అనుకూలంగా , చట్ట వ్యతిరేకంగా నైనా వార్డులను ఏర్పరుచుకోవాలని ప్రయత్నిస్తున్నారు. వీరికి కొంత మంది అధికారులు వత్తాసు పలుకుతున్నట్లు సమాచారం ఉన్నదని తెలియ జేశారు. ఎటువంటి చట్ట విరుద్ధమైన మార్పులు చేర్పులు జరిగినా బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో మండల పంచాయతీ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు.

## బీసీల ధర్నా, ఎంఆర్ఓ కి మెమోరాండం సమర్పించిన..

### బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్ ప్రతినిధి**
శేరిలింగంపల్లి బీసీల ధర్నా మండల, కలెక్టర్ల కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య బీసీ సంఘాల పిలుపుమేరకు కలెక్టర్ ఆఫీసులో మండల ఆఫీసులో రాష్ట్ర ప్రభుత్వ ఆఫీసులను దిగ్బంధము చేసి మెమొరండం సమర్పించడం జరిగింది. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు బీసీ ఫెడరేషన్ శేరిలింగంపల్లి బిసి సంక్షేమ సంఘం, మియాపూర్ బీసీ సంఘం కలిసి మెమరాండం ఇవ్వడం జరిగింది. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ 42 శాంతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తానని రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పడమే కాకుండా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం, తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు 42% రాబోవు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ఇవ్వాలని కుమార్, బత్తుల సిద్దేశ్వర్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అమర నిరాహారదీక్ష చేయడమే కాకుండా అన్ని జిల్లాల్లో, మండలాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని సర్పంచ్ నుండి మేయర్ వరకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి తిరుపతి, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బి కృష్ణ మియాపూర్ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, కార్యదర్శి నరసింహ యాదవ్, శేరిలింగంపల్లి మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, యువజన సంఘం అధ్యక్షులు , కే నరసింహ యాదవ్, నెహ్రూ నగర్,ఈశ్వర్ గౌడ్, హరికృష్ణ చారి, బీసీ సంఘాల నాయకులు పాల్గొని జై బిసి బీసీల ఐక్యత వర్ధిల్లాలి 42 శాతం రిజర్వేషన్ అమలు వెంటనే చేయాలి స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలని స్లోగన్లతో ఎమ్మార్వో ప్రాంగణం మార్మోగింది.



# హిందూ ధర్మంపై భారీ కుట్ర.. కఠిన చర్యలు తీసుకోండి

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇది క్షమించరాని నేరమని..దీనిపై సీబీఐ దర్యాప్తు జరిపించాలన్నారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై దుమారం చెలరేగిన వేళ.. సీఎం చంద్రబాబుకు బండి సంజయ్ లేఖ రాశారు. "ఈ వ్యవహారం శ్రీవారి భక్త కోటిని, యావత్ ప్రపంచంలోని హిందుల మనోభావాలను తీవ్రంగా కలచివేస్తోంది. తిరుమల పవిత్రతను దెబ్బతీశారని, అన్యమత ప్రచారం జరుగుతోందని గతంలో ఫిర్యాదులు వచ్చినా అప్పటి పాలకులు పట్టించుకోలేదు. ఎర్రచందనం కొల్లగొడుతూ ఏడు కొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని చెప్పినా స్పందించలేదు. జంతువుల కొవ్వును లడ్డూ ప్రసాదంలో వినియోగించారని మీరు చేసిన వ్యాఖ్యలతో కల్తీ నిజమేనని యావత్ హిందూ సమాజం భావిస్తోంది. ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించడం అత్యంత నీచం. దీన్ని హిందూ ధర్మంపై జరిగిన భారీ కుట్రగానే భావిస్తున్నాం. లడ్డూ ప్రాముఖ్యతను తగ్గించేందుకు తితిదేపై కోట్ల మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు ఈ కుట్ర చేశారు.. క్షమించరాని నేరానికి ఒడిగట్టారు""అన్యమతస్తులకు తితిదే పగ్గాలు అప్పగించడం, ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. ఉన్నత స్థాయి వ్యక్తుల ప్రమేయం లేనిదే ఏళ్ల తరబడి ఈ కల్తీ దందా జరిగే అవకాశం లేదు. సీబీఐతో విచారణ జరిపిస్తేనే సమగ్ర దర్యాప్తు జరిగి వాస్తవాలు నిగ్గు తేలే అవకాశముంది. ఈ విషయంలో అంతిమ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజకీయ ప్రయోజనాలను పూర్తిగా పక్కన పెట్టి హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. తక్షణమే సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోండి" అని చంద్రబాబును బండి సంజయ్ కోరారు.

# తెలంగాణ మంత్రివర్గ సమావేశం




హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ( అధ్యక్షతన జరుగున్న ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చ జరుగనుంది.ముఖ్యంగా హైడ్రాకు సంబంధిం సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నారు. హైడ్రా చట్టబద్ధతపై కేబినెట్‌లో మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. హైడ్రాపై వెంటనే ఆర్డినెన్స్ జారీ చేసే అవకాశం ఉంది.రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలకు ఉన్న విశేష అధికారాలు హైడ్రాకు ఇవ్వడంపై కేబినెట్ చర్చించునుంది. ఇకపై నోటీసుల నుంచి కూల్చివేతల వరకు హైడ్రాకు సర్వాధికారాలు ఇచ్చేలా కేబినెట్‌లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. హైడ్రాకు ప్రత్యేక పోలీస్ స్టేషన్, అధికారుల కేటాయింపుపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హైడ్రా బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

ఆ మూడింటికీ ఆమోద ముద్ర.. అలాగే మరికొన్ని అంశాలపై కూడా కేబినెట్ చర్చించనుంది. ధరణి కమిటీ చేసిన 54 సిఫారసులపైనా చర్చించి, అమలుపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. బీసీ కులగణన పై చర్చ జరుగనుంది. పలు విశ్వవిద్యాలయాలకు కొత్త పేరు పెట్టడంపై కూడా మంత్రిమండలిలో చర్చించనున్నారు. హైదరాబాద్‌లోని తెలుగు యూనివర్సిటీకి ప్రముఖ కవి, రచయిత, పాత్రికేయుడు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు.. అలాగే ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేస్తున్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని సర్కార్ ఇప్పటికే నిర్ణయించింది. ఈ మూడింటికీ మంత్రివర్గం ఆమోదముద్ర వేయనుంది. కొత్తగా ఏర్పాటు చేయాలనుకుంటున్న 225 గ్రామ పంచాయతీలు, ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనంపైనా నేటి కేబినెట్‌లో చర్చించనున్నారు.

# టెర్రరిస్టుల పట్ల కఠినంగా ఉండాలి

## కేంద్రమంత్రి నిత్యానంద్ రాయ్



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

సైబర్ క్రైమ్ పెను సవాల్‌గా మారిందని కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్ అన్నారు. ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలన్నారు.హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీసు అకాడమీలో 76వ ఐపీఎస్ ప్రొబేషనర్ల పాసింగ్ ఔట్ పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య?అతిథిగా హాజరై మాట్లాడారు. డిజిటల్ యుగంలో టెక్నాలజీతో అప్డేట్ అవుతూ ఉండాలన్నారు.సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్‌తో పాటు ఇతర అనేక సైబర్ సంబంధిత కార్యక్రమాలు కేంద్ర హోంశాఖ పరిధిలోకి వచ్చాయని తెలిపారు. నేరస్తులను పట్టుకొని వారికి తొందరగా శిక్షలు పడేలా చూడాలన్నారు. కొత్త క్రిమినల్ చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కాగా నేషనల్?పోలీస్?అకాడమీలో అకాడమీలో 188 మంది ట్రైనీ ఐపీఎస్?లు ట్రైనింగ్ పూర్తిచేస్తున్నారు. వీరిలో 54 మంది మహిళలు ఉన్నారు. ఏపీకి 4, తెలంగాణ నలుగురు ట్రైనీ ఐపీఎస్?లను కేటాయించారు.

# చెప్పిందేంటి.. చేస్తున్నదేంటి..? కేటీఆర్

హైదరాబాద్: (అక్షరంన్యూస్)



రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..?అని ప్రశ్నించారు. 'ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు. రైతు భరోసా, రుణమాఫీపై ఎన్నికల వేళా బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేలచూపులు చూస్తున్నాడు.కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా కుండా బద్దలు కొట్టాడు. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు..? ఇది ముమ్మాటికీ మోసం, నయవంచన. నమ్మక ద్రోహాన్ని రైతులు ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతుకోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు' అంటూ కేటీఆర్ ట్వీట్?చేశారు.

# జానీ నాలుగేళ్లుగా లైంగిక దాడి చేశాడు.. అతనే చెప్పాడు: పోలీసులు




హైదరాబాద్: (అక్షరంన్యూస్)

అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్?పై లైంగిక వేధింపుల కేసులో ప్రముఖ కొరియోగ్రాఫర్, జనసేన నేత జానీ అలియాస్ జానీ భాషా అరెస్ట్ అయిన విషయం తెలిసిందే.ఉప్పరపల్లి కోర్టు జానీకి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో పోలీసులు అతడిని చంచల్ గూడ్ జైలుకు తరలించారు. అయితే, కొరియాగ్రాఫర్ జానీ రిమాండ్ రిపోర్ట్?లో పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు. తమ విచారణలో జానీ నేరాన్నీ అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు.దురుద్దేశంతోనే జానీ ఆమెను అసిస్టెంట్‌గా చేర్చుకున్నాడన్న పోలీసులు.. నాలుగేళ్లుగా బాధితురాలిపై పలుమార్లు లైంగిక దాడి చేసినట్లు వెల్లడించారు. 2020లో ముంబైలోని ఓ హోటల్ లో కూడా జానీ లైంగిక దాడికి పాల్పడినట్లు.. ఈ విషయాన్ని విచారణలో జానీనే ఒప్పుకున్నట్లు తెలిపారు. లైంగిక దాడి జరిగినప్పుడు బాధితురాలి వయసు 16 ఏళ్లని వెల్లడించిన పోలీసులు.. జానీ భార్య కూడా బాధితురాలిని బెదిరించిందని జానీ రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.ఇదిలా ఉంటే తనపై నమోదైన కేసుపై స్పందించిన జానీ.. ఇది అక్రమ కేసు అని.. తనను కావాలని టార్గెట్ చేశారని అన్నారు. తనను ఇరికించేందుకు కొందరు కుట్ర చేస్తున్నారన్న జానీ.. లీగల్?గా ఫైట్ చేస్తానని స్పష్టం చేశారు. తనను టార్గెట్ చేసిన ఎవరిని వదలనని.. వడ్డీతో సహా చెల్లిస్తానని జానీ హెచ్చరించారు. జానీ వెర్షన్ ఇలా ఉంటే.. పోలీసులు మాత్రం రిమాండ్ రిపోర్టులో జానీ నేరం అంగీకరించాడని పేర్కొనడం సంచలనంగా మారింది. దీంతో కొరియోగ్రాఫర్ జానీ కేసుపై ఉత్కంఠ నెలకొంది.

# రూరల్ ఏరియాలకు ఐటీని విస్తరిస్తం:మంత్రి సీతక్క

**పంచాయతీరాజ్‌శాఖతో నాకు పెద్ద బాధ్యత వచ్చింది -రూరల్‌ఏరియాలకు ఐటీని విస్తరిస్తం**

**సవాళ్లను చాలెంజ్‌లుగా తీసుకోవాలె -వర్క్‌ప్లేస్‌లో మహిళలను వేధిస్తే సహించేది లేదు**

**సేఫ్టీ కోసం టీసేఫ్‌యాప్‌తెచ్చాం మంత్రి సీతక్క**




హైదరాబాద్: (అక్షరంన్యూస్)

గ్రామీణ ప్రాంతాలకు ఐటీని విస్తరిస్తామన్నారు మంత్రి సీతక్క. వ్యాపారులు కేవలం పట్టణ ప్రాంతాల్లోనే పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారు..రూరల్ ఏరియాల్లో కూడా పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించాలని కోరారు. మహిళలకు పరిశ్రమల్లో పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందినప్పుడే సమాజంలో అంతరాలు తగ్గుతాయన్నారు.ఎవరి మీద ఆధారపడకుండా కష్టాన్ని నమ్ముకున్న..మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఇప్పుడు మంత్రిగా పట్టుదలతో ప్రజలకు సేవ చేస్తున్నానని మంత్రి సీతక్క తెలిపారు. మహిళలు తక్కువ అనే ఆలోచన నుంచి బయటకు రావాలని మంత్రి కోరారు.శుక్రవారం( సెప్టెంబర్ 20) మాదాపూర్?లోని టెక్? మహీంద్రా క్యాంపుస్??లో సీఐఐ ఇండియన్? ఉమెన్? నెట్??వర్క్? తెలంగాణ 10వ వార్షిక లీడర్?షిప్?సదస్సును సీతక్క ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మహిళలు సమాజ సృష్టికర్తలు అని అన్నారు. సమాజంలో మహిళలను చిన్నచూపు చూసే మెంటాలిటీ ఉంది.. అందుకే మహిళలు ఇంకా వెనకబడే ఉన్నారు. ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నా..పురుషులే గొప్ప అనే భావన ఉంది.ఆదివాసీ మహిళకు పంచాయతీ రాజ్? శాఖను ఇచ్చారు. 13 వేల గ్రామపంచాయతీలు, రెండు కోట్ల మంది ప్రజలకు సేవ చేసే బాధ్యత వచ్చింది. అందుకే బాధ్యతగా పనిచేస్తున్నానన్నారు.

# ఆల్కహాల్ వల్ల బ్లడ్ షుగర్ లో వచ్చే మార్పులు...



ఆల్కహాల్ తీసుకునేటప్పుడు, ఈ ఖాళీ కేలరీలు ఎటువంటి పోషక విలువలను కలిగి ఉండవని మరియు వాస్తవానికి మీ మొత్తం శరీరానికి హాని కలిగిస్తాయని ప్రజలు గుర్తించరు. చాలా ఆల్కహాల్‌లలో చక్కెర ఎక్కువగా ఉంటుంది మరియు ఒక్కో పింట్‌కు 5-6 టీస్పూన్ల చక్కెర ఉంటుంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ రోజుకు ఈ మొత్తంలో చక్కెరను తినాలని మరియు దానిని మించకూడదని సిఫార్సు చేస్తుంది. కాబట్టి ఒక వ్యక్తి ఆల్కహాల్ తాగినప్పుడు అది వారి రక్తంలో చక్కెర స్థాయిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. ఈ పోస్ట్‌లో మీరు ఆల్కహాల్ తాగినప్పుడు రక్తంలో చక్కెర స్థాయి ఎంతవరకు ప్రభావితమవుతుందో చూడవచ్చు.



**రక్తంలో చక్కెర అంటే ఏమిటి?**

రక్తంలో చక్కెర, గ్లూకోజ్ అని కూడా పిలుస్తారు, ఇది మానవ శరీరానికి శక్తి యొక్క ప్రధాన వనరు మరియు మనం రోజూ తినే ఆహారాల ద్వారా సరఫరా చేయబడుతుంది. మనం తినే అన్ని ఆహారాలలో కొన్ని రకాల కార్బోహైడ్రేట్లు మరియు కేలరీలు ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ, ఆల్కహాల్ వంటి పానీయాల విషయానికి వస్తే, రక్తంలో చక్కెరలో అకస్మాత్తుగా తగ్గుదల లేదా స్పైక్ సంభవించవచ్చు. ఇప్పుడు, ఇది ఒక వ్యక్తి వినియోగించే ఆల్కహాల్ పరిమాణం లేదా వైన్, విస్కీ, వోడ్కా లేదా జిన్ వంటి పానీయం యొక్క స్వభావంపై ఆధారపడి ఉంటుంది. ఆల్కహాల్ అధిక స్థాయి, అది ఒక వ్యక్తి యొక్క రక్తంలో చక్కెరను ప్రభావితం చేస్తుంది.

**చక్కెర శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది?**

ఒక వ్యక్తి చాలా చక్కెరను తీసుకుంటే అది అనేక విధాలుగా హాని కలిగిస్తుంది. మొదటిది, అధిక చక్కెర ఉత్పత్తిలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి మరియు ఆ పదార్ధం యొక్క అధిక వినియోగం అనారోగ్యకరమైన బరువు పెరగడానికి దారితీస్తుంది. ఒక వ్యక్తి అధిక బరువుతో ఉన్నప్పుడు, అది టైప్ 2 మధుమేహం మరియు గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు వ్యక్తిని గురి చేస్తుంది. ఆల్కహాల్‌లో అధిక చక్కెర కూడా దంత క్షయానికి దారి తీస్తుంది, దీనికి చికిత్స చేయకుండా వదిలేస్తే మరింత కావిటీస్ ఏర్పడవచ్చు. మీ ఇంట్లోకి దోమలు రాకుండా ఉండాలంటే ఈ సింపుల్ ట్రిక్స్ కరెక్ట్ గా చేస్తే సరిపోతుందో తెలుసా?

**ఆల్కహాల్ రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది**


ఒక వ్యక్తి చాలా ఆల్కహాల్ తాగితే, అది రక్తంలో చక్కెరలో అనారోగ్యకరమైన తగ్గుదలకు కారణమవుతుంది ఎందుకంటే ఇది కాలేయం యొక్క పనితీరును భంగపరుస్తుంది, ఇది రక్తంలో గ్లూకోజ్‌ను ఉత్పత్తి చేస్తుంది మరియు రక్తంలో చక్కెరను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. ఒక వ్యక్తికి తక్కువ చక్కెర ఉంటే, శక్తి తక్కువగా ఉంటుంది మరియు ఒక వ్యక్తి బలహీనంగా, నాడీగా, ఆకలిగా లేదా తలనొప్పిగా అనిపించవచ్చు.

**ఎవరికైనా 'తక్కువ రక్తంలో చక్కెర' ఉంటే ఏమి జరుగుతుంది?**

ఒక వ్యక్తి తక్కువ రక్తంలో చక్కెర స్థాయిలను అనుభవించినప్పుడు, అది గందరగోళం మరియు నిద్రలేమిని సృష్టించవచ్చు. ఒకరికి మూర్ఛలు మరియు నిదానమైన ప్రసంగం కూడా ఉండవచ్చు. వీటన్నింటికీ కారణం ఎపినెఫ్రైన్ అని కూడా పిలువబడే 'ఫైట్-ఆర్-ఫ్లైట్ హార్మోన్', ఇది చెమట, ఆందోళన మరియు వణుకు కలిగిస్తుంది.

ఆల్కహాల్ తాగేటప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా సమతుల్యం చేసుకోవాలి ఎల్లప్పుడూ మీ పానీయాన్ని దేనితోనైనా కలపండి మరియు ఖాళీ కడుపుతో ఎప్పుడూ త్రాగకండి. త్రాగడానికి తొందరపడకండి, నెమ్మదిగా సిప్ చేస్తూ ఆనందించండి. మీరు ఎప్పుడు తాగాలని అనుకున్నా, శరీరం హైడ్రేట్ గా ఉండేలా నీరు ఎక్కువగా తాగేలా చూసుకోండి. ఆల్కహాల్ శరీరాన్ని లోపలి నుండి డీహైడ్రేట్ చేస్తుంది. గ్లూకోజ్ మాత్రలు లేదా గ్లూకోజ్ బిస్కెట్లు వంటి బ్లడ్ షుగర్ తక్కువగా ఉన్న సందర్భంలో ఎల్లప్పుడూ స్వీట్లను కలిగి ఉండండి.

# ఉదయాన్నే ఈ సమస్య ఉంటే మీకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది... జాగ్రత్త!



క్యాన్సర్ అనేది ప్రపంచంలోని అత్యంత ప్రాణాంతక వ్యాధులలో ఒకటి, ఇది దురదృష్టవశాత్తూ మొదట్లో ఎటువంటి లక్షణాలను చూపదు. ఫిబ్రవరి 3, 2022న ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన తాజా డేటా ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా మర ణాలకు ప్రధాన కారణం క్యాన్సర్, 2020 నాటికి దాదాపు 10 మిలియన్ల మరణాలు లేదా ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నారు .అత్యంత సాధారణ క్యాన్సర్లు రొమ్ము, ఊపిరితిత్తులు, పెద్దప్రేగు మరియు మల మరియు ప్రోస్టేట్ క్యాన్సర్లు. కానీ వీటిని ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు. ఈ పోస్ట్‌లో మీరు క్యాన్సర్‌కు అత్యంత ప్రారంభ లక్షణం ఏమిటో చూడవచ్చు.

**క్యాన్సర్ లక్షణాలు**

దగ్గు అనేది అలసట వంటి సాధారణ రుగ్మతలు మరియు క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యాలతో సహా అనేక వ్యాధులకు ప్రేరేపించే లక్షణం. మీరు నిద్రలేవగానే నిరంతర దగ్గు ఏదైనా ఇతర సమస్యకు సంకేతం అయినప్పటికీ, క్యాన్సర్‌తో దాని అనుబంధాన్ని తోసిపుచ్చలేము, ప్రత్యేకించి మీకు ధూమపానం అలవాటు ఉంటే. "ధూమపానం చేసేవారు తరచుగా ఉదయాన్నే దగ్గుతో మేల్కొంటారు. అయితే, వారు రెండు వారాల కంటే ఎక్కువ కాలం పాటు నిరంతర దగ్గు ఉంటే తప్పనిసరిగా చెక్ చేయించుకోవాలి, ముఖ్యంగా మీరు ధూమపానం చేస్తే," అని అంతర్జాతీయ జర్నల్‌లో కెమిస్ట్ క్లిక్‌లోని ఫార్మసిస్ట్ అబ్బాస్ కనాని అన్నారు. చాలా ముఖ్యమైన లక్షణం నిరంతర గొంతు నొప్పితో మేల్కొలపడం మరియు రెండు వారాల కంటే ఎక్కువ మెరుగుదల సంకేతాలు ఉండవు.

**క్యాన్సర్‌కు కారణమేమిటి?**

అయోనైజింగ్ రేడియేషన్ భౌతిక క్యాన్సర్లుబీ ఆస్బెస్టాస్, పొగాకు పొగ భాగాలు, ఆల్కహాల్, అఫ్లాటాక్సిన్ (ఆహార కాలుష్యం) మరియు ఆర్సెనిక్ (తాగునీటి కాలుష్యం) వంటి రసాయన క్యాన్సర్ కారకాలుబీ మరియు వైరస్‌లు, బ్యాక్టీరియా లేదా పరాన్నజీవులు వంటి కొన్ని జీవసంబంధమైన క్యాన్సర్‌లు క్యాన్సర్‌కు కారణమవుతాయి. మానవ శరీరంలోని సాధారణ కణాలు కణితి కణాలుగా మారినప్పుడు క్యాన్సర్ వస్తుంది. క్యాన్సర్‌కు ముందు వచ్చే గాయం నుంచి ప్రాణాంతక కణితి వరకు అనేక దశల్లో క్యాన్సర్ తీవ్రత పెరుగుతుంది.

**క్యాన్సర్‌కు వివిధ ప్రమాద కారకాలు ఏమిటి?**

పొగాకు వాడకం, మద్యపానం, అనారోగ్యకరమైన ఆహారం, తక్కువ శారీరక శ్రమ మరియు వాయు కాలుష్యం క్యాన్సర్‌కు కొన్ని ప్రమాద కారకాలు. కొన్ని దీర్ఘకాలిక అంటువ్యాధులు క్యాన్సర్‌గా కూడా పురోగమిస్తాయి. 2018లో ప్రపంచవ్యాప్తంగా వచ్చే క్యాన్సర్‌లలో దాదాపు 13% హెలికోబాక్టర్ పైలోరీ, హ్యూమన్ పాపిల్లోమావైరస్ , హెపటైటిస్ బి వైరస్, హెపటైటిస్ సి వైరస్ మరియు ఎప్స్టీన్-బార్ వైరస్ వల్ల సంభవిస్తాయని అంచనా వేసింది.

**క్యాన్సర్‌ను ఎలా నివారించాలి?**

ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం, పొగాకు మరియు ఆల్కహాల్‌కు దూరంగా ఉండటం, టీకాలు వేయడం మరియు అతినీలలోహిత వికిరణాన్ని నివారించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. క్యాన్సర్‌తో పోరాడే కొన్ని ఆహారపదార్థాలు ఏమిటో నిశితంగా పరిశీలిద్దాం.

**ఆపిల్**

యాపిల్స్‌లో పాలీఫెనాల్స్ ఉంటాయి, ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి.పాలీఫెనాల్స్ అనేది మొక్కల ఆధారిత సమ్మేళనాలు, ఇవి మంట, గుండె జబ్బులు మరియు ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. కొన్ని పరిశోధనలు పాలీఫెనాల్స్ క్యాన్సర్ నిరోధక మరియు యాంటీ ట్యూమర్ లక్షణాలను కలిగి ఉండవచ్చని సూచిస్తున్నాయి.

**బెర్రీస్**

బెర్రీస్‌లో విటమిన్లు, మినరల్స్ మరియు డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు మరియు సంభావ్య ఆరోగ్య ప్రయోజనాల కారణంగా శాస్త్రవేత్తలు బెర్రీలపై ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. బ్లాక్‌బెర్రీస్‌లో ఉండే ఆంథోసైనిన్స్ అనే సమ్మేళనం పెద్దప్రేగు కాన్సర్ యొక్క బయోమార్కర్లను తగ్గిస్తుందని ఒక అధ్యయనం నమ్మదగిన సాక్ష్యాలను చూపుతుంది. బ్లూబెర్రీస్ యొక్క శోథ నిరోధక ప్రభావాలు ఎలుకలలో రొమ్ము క్యాన్సర్ కణితుల పెరుగుదలను నిరోధిస్తాయని మరొక అధ్యయనం నిరూపిస్తుంది.

**క్యారెట్లు**

క్యారెట్‌లో విటమిన్ కె, విటమిన్ ఎ మరియు యాంటీఆక్సిడెంట్‌లతో సహా అనేక ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. క్యారెట్‌లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది, ఇది వాటి ప్రత్యేకమైన నారింజ రంగుకు కారణమవుతుంది. రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో బీటా కెరోటిన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని మరియు కొన్ని రకాల క్యాన్సర్‌లను నివారిస్తుందని ఇటీవలి అధ్యయనాలు చూపిస్తున్నాయి.

# ప్రాచీన భారతీయ మహిళల మెరిసే





భారతీయ మహిళలు తమ అందానికి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందారు. మన పూర్వీకులు ఇచ్చిన అనేక బ్యూటీ టిప్స్ భారతీయ మహిళల అందానికి ప్రధాన కారణం అని ఎప్పటికీ మర్చిపోలేము. ప్రతి సీజన్‌లో మా మహిళల అలంకరణ మారుతోంది. భారతీయ వంటకాల్లోని అనేక పదార్థాలు ప్రాచీన కాలంలో సౌందర్య సాధనంగా ఉపయోగించబడ్డాయి. అదనంగా, అనేక మూలికలను సౌందర్య సాధనాలలో ఉపయోగించారు. ఇది మాత్రమే కాదు భారతీయ మహిళలు తమ ప్రకాశించే అందం కోసం ప్రాచీన కాలంలో కొన్ని విభిన్న పదార్థాలను ఉపయోగించేవారు. ప్రాచీన కాలంలో భారతీయ మహిళలు ఉపయోగించే వింతైన సౌందర్య సాధనాలు ఏమిటో ఈ పోస్ట్‌లో మీరు చూడవచ్చు.

**ఆవు పేడ మరియు మూత్రం**

వినడానికి విసుగ్గా అనిపించవచ్చు, కానీ ఇది నిజం. ప్రాచీన కాలం నుండి భారతదేశంలో ఆవు అత్యంత గౌరవనీయమైన జంతువు. ఇది అనేక విధాలుగా ఉపయోగపడుతుంది మరియు దాని నుండి పొందిన ఉత్పత్తులు అనేక ఉత్పత్తులకు సహాయపడతాయి. ఆవు పేడ మరియు మూత్రం కూడా ప్రాచీన కాలంలో అనేక కాస్మెటిక్ ఉత్పత్తులలో ఉపయోగించబడ్డాయి, వాటి యాంటీ బాక్టీరియల్ లక్షణాల కారణంగా, అవి అనేక చర్మ సంబంధిత సమస్యల నుండి రక్షించడానికి ఉపయోగించబడ్డాయి. శరీరం మరియు ఫేస్ ప్యాక్‌ల నిర్విషీకరణ, మోటిమలు చికిత్స మరియు మడమ చికిత్సలో వీటిని ఉపయోగించారు. అందమైన చర్మాన్ని పొందడానికి మీరు అన్నింటినీ భరించాలి. స్త్రీలు తెలియకుండా చేసే 'ఈ' తప్పులతో మగాళ్లకు దూరమవుతారట...! స్త్రీలు తెలియకుండా చేసే 'ఈ' తప్పులతో మగాళ్లకు దూరమవుతారట...!

**తమలపాకు**

సాంప్రదాయ మతపరమైన వేడుకలు మరియు వైద్యంలో చాలా విలువైన ఈ ఆకులు భారతీయ సంస్కృతిలో ముఖ్యమైన భాగంగా మారాయి. తమలపాకు లేకుండా ఏ పార్టీ ముగియదు. ఈ ఆకు యొక్క ఆశ్చర్యకరమైన మరియు తక్కువ తెలిసిన లక్షణం దాని విషపూరితమైన లక్షణాల కారణంగా మొటిమలకు గురయ్యే చర్మానికి చికిత్స చేయడం. మొగల్ చక్రవర్తులు తమలపాకును ఇష్టపడటంలో ఆశ్చర్యం లేదు. వారి మెరిసే చర్మానికి తమలపాకు ప్రధాన కారణం.

**కరివేపాకు**

ఈ ఆకు భారతీయ వంటకాలలో విస్తృతంగా ఉపయోగించే పదార్థం. వాటిలోని పోషకాలు ఆరోగ్యానికి మాత్రమే కాకుండా సౌందర్య సాధనంగా కూడా ఉపయోగించబడతాయి. వాటిలో అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఉన్నందున, అవి ముఖం మరియు జుట్టు ఉత్పత్తులలో ముఖ్యమైన పదార్థంగా మారాయి. నేరుగా తీసుకున్నప్పటికీ లేదా జుట్టు లేదా ముఖంపై బాహ్యంగా పూసినా, ఆ అయస్కాంతాన్ని మీ చర్మానికి జోడించడం లేదా మీ జుట్టుకు పచ్చదనం అందించడం. సెక్స్ తర్వాత మహిళలు వికారంగా ఉండటానికి ఇది ఒక కారణం ... త్వరగా డాక్టర్‌ను సంప్రదించండి ...!¬

**ముత్యం**

ఇప్పుడు అందం ఉత్పత్తులలో ఉపయోగించే ఈ వస్తువు ఒకప్పుడు సంపన్నుల కోసం రిజర్వ్ చేయబడింది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉండటమే కాకుండా, వాటిని నగలలో విస్తృతంగా ఉపయోగిస్తారని అందరికీ తెలుసు. కానీ, వాటిని భారతీయ సమాజంలోని అగ్రవర్ణాలు చర్మానికి జోడించడం ద్వారా ఆ యువత ప్రకాశాన్ని మృదువుగా చేయడానికి ఉపయోగించారు. భారతీయ రాజ కుటుంబం ముత్యాలను ఎందుకు ఎక్కువగా ఉపయోగిస్తుందో ఇప్పుడు మీకు అర్థమైందా?

**నువ్వులు**

నువ్వుల గింజలు వంటలో మాత్రమే కాక ుండా ఆయుర్వేదంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని మీకు తెలుసా? కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో నువ్వులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మొదట్లో, డియోడరెంట్ కలప మరియు ఇతర పదార్థాలతో కలిపి, ఈ విత్తనాలు ప్రకాశవంతమైన చర్మం మెరుపును ప్రోత్సహించే ఉత్పత్తులుగా తయారు చేయబడతాయి.

**ఎర్ర కందిపప్పు పొడి**

మన ఆరోగ్యానికి ప్రోటీన్ అధికంగా ఉండే చిక్కుళ్ళు ముఖ్యమైనవని మనకు తెలుసు. అయితే ఎర్ర పప్పు పిండి చాలా సంవత్సరాలుగా చర్మాన్ని మృదువుగా మరియు జుట్టు రాలడాన్ని అరికట్టడానికి వాడుతున్నారని మీకు తెలుసా? కాబట్టి తదుపరిసారి మీరు మీ చర్మాన్ని ప్రకాశవంతం చేయాలని అనుకున్నప్పుడు ముందుగా ఎర్ర కాయధాన్యాల పిండిని తీసుకోండి.

**ధనియాలు**

సింధు లోయ నాగరికత నుండి ఈ కొత్తిమీర విత్తనాలను క్రిమినాశక లక్షణాల కోసం ఉపయోగిస్తున్నారు. ఇది మొటిమలు మరియు ఇతర చర్మ సంబంధిత సమస్యల చికిత్సలో వాటి విస్తృత ఉపయోగాన్ని వివరిస్తుంది. అదనంగా, పాత మహిళలు జుట్టు రాలడాన్ని నియంత్రించడానికి మరియు కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడానికి దీనిని ఉపయోగించారు. దాని ఆరోగ్య ప్రయోజనాలను ఎప్పుడూ తక్కువ అంచనా వేయవద్దు.

**మెంతులు**


ఫెన్నెల్ అనేది ఆహారంలో, ముఖ్యంగా భారతీయ వంటకాల్లో సాధారణంగా ఉపయోగించే పదార్థాలలో ఒకటి. పురాతన కాలం నుండి ఇది తక్కువ వయస్సును చూపించడానికి మరియు ముఖం మరియు జుట్టును తాజాగా ఉంచడానికి ఉపయోగించబడింది.

**శనగపిండి**

మీరు నాలాగే హమ్మస్ ప్రేమికులైతే లేదా మీ బ్రేక్ ఫాస్ట్ టేబుల్‌పై ఫలాఫెల్ లేకుండా చేయలేకపోతే, మీకు ఇది ఆసక్తికరంగా అనిపించవచ్చు. చిక్పీ పిండి చాలా కాలం నుండి టాన్ తొలగించడానికి మరియు చర్మాన్ని మృదువుగా చేయడానికి సాంప్రదాయకంగా ఉపయోగించబడుతుంది. ఆయుర్వేద ప్రతిపాదకులు దీనిని అద్భుతమైన హెయిర్ ప్యాక్‌గా సమర్థవంతంగా ఉపయోగిస్తారని హామీ ఇచ్చారు!

**పసుపు**

చివరగా, వంటగది మసాలా సాధారణంగా భారతీయ వంట రుచి మరియు రంగును సుసంపన్నం చేయడానికి ఉపయోగిస్తారు. పసుపు! అవును! మీరు సరిగ్గా విన్నారు! యాంటీ ఆక్సిడెంట్లు పూర్తి. ఈ పదార్థం దాదాపు 5,000 సంవత్సరాల నుండి ఉపయోగి ంచబడింది, చర్మం లేదా రోజ్ వాటర్ వంటి స్కిన్ క్లీనర్‌లతో పాటు, టాన్ తొలగించి గ్లో జోడించడానికి. పసుపు యొక్క ఆరోగ్య ప్రయోజనాలను కూడా చూడండి.



# చపాతీ మరియు పూరీలకు అద్భుత కాంబినేషన్ ఆలూ పన్నీర్ గ్రేవీ



పన్నీర్ ప్రియులారా! ఈరోజు మేము మీ కోసం అద్భుతమైన పన్నీర్ రెసిపీని చూడబోతున్నాం. అదే ఆలూ పన్నీర్ గ్రేవీ. ఈ ఆలూ పన్నీర్ గ్రేవీ చపాతీ మరియు పూరీతో పాటు తింటే అద్భుతంగా ఉంటుంది. మరి కొందరికి శిశువు వయసు పెరిగే కొద్దీ, అతను లేదా ఆమె దీనిని మించిపోతారు.మీరు ఆలూ పన్నీర్ గ్రేవీని ఎలా తయారు చేయాలో తెలుసుకోవాలనుకుంటున్నారా?ఇడ్లీ, దోసె , రైస్ దేనికైనా రుచికి వంకాయ పచ్చడి ఇడ్లీ, దోసె , రైస్ దేనికైనా రుచికి వంకాయ పచ్చడి

**అవసరమైనవి:**

నూనె - 2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర - 1 టేబుల్ స్పూన్, సింపుల్ అండ్ టేస్టీ.. బ్యాచులర్ సాంబార్ రిసిపి సింపుల్ అండ్ టేస్టీ.. బ్యాచులర్ సాంబార్ రిసిపి

ఉల్లిపాయ - 1 (సన్నగా తరిగి పెట్టుకోవాలి), కారం పొడి - 2 టేబుల్ స్పూన్లు, ధనియాల పొడి - 1 టేబుల్ స్పూన్, పసుపు పొడి - 1 టేబుల్ స్పూన్, టమోటో - 2 (తరిగినవి), గసగసాలు - 1 1/2 టేబుల్ స్పూన్లు, బంగాళదుంపలు - 2 (చిన్న ముక్కలు), వెన్న - 200 గ్రా, ఉప్పు - రుచికి సరిపడా, చక్కెర - 1 టేబుల్ స్పూన్, నీరు - కావలసిన మొత్తం. గరమ్ మసాలా - 1 1/2 tsp, కొత్తిమీర - ఒక పిడికెడు (తరిగినవి)

**రెసిపీ తయారీ విధానం:**

ముందుగా టొమాటోలు, గసగసాలు వేసి నీళ్లు పోసి ఓవెన్‌లో పెట్టి మూతపెట్టి 10-15 నిమిషాలు ఉడికించాలి. తర్వాత చల్లారనిచ్చి మిక్సీ జార్ లో వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఓవెన్ లో ఫ్రైయింగ్ పాన్ పెట్టి అందులో నూనె పోసి వేడయ్యాక జీలకర్ర వేసి తాలింపు వేయాలి. తర్వాత ఉల్లిపాయ వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. తర్వాత కారం, ధనియాల పొడి, పసుపు, బంగాళదుంపలు వేసి బాగా కలపాలి. తర్వాత కొద్దిగా నీళ్లు పోసి మూతపెట్టి మీడియం మంట మీద 15 నిమిషాలు ఉడికించి బంగాళదుంపలను ఉడికించాలి. బంగాళదుంపలు బాగా వేగిన తర్వాత అందులో మెత్తగా తరిగిన టొమాటోలు వేసి కలపాలి, కావాలనుకుంటే మరికొంత నీరు పోసి పంచదార వేసి బాగా మరిగించాలి. గ్రేవీలో పచ్చివాసన పోయిన తర్వాత, పన్నీర్ ముక్కలను వేసి, నూనె విడిపోయే వరకు తక్కువ వేడి మీద మరిగించి, గరం మసాలా మరియు కొత్తిమీర వేసి కలపాలి. అంతే, ఆలూ పన్నీర్ గ్రేవీ రెడీ.

# ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ





**- బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి**

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 20 (అక్షరంన్యూస్):** భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగినటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జాతీయ నాయకులు కర్ణాటక ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు తల్లాడల్లో కొందరుకు వారు సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వం గల ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఓసారి సభ్యత్వాన్ని పునరుద్ధరణ చేసేటటువంటి ఏకైక పార్టీ భాజాపాయేనని తెలిపారు. భాజాపాలోకోట్లాదిమంది దేశ వ్యాప్తంగా యువత మహిళలు రైతులు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా చేరుతున్నారని తెలిపారు. మన ప్రాంతంలో కూడా భాజాపాలో స్వచ్ఛందంగా అధిక సంఖ్యలోచేరుతున్నారని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ పాలన వలె మన తెలంగాణలో కూడా బజాప పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఆ ఫలితమే మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాజపాకు ఎనిమిది సీట్లతో ప్రజలు పట్టడం కట్టారని పేర్కొన్నారు. ప్రజా పరిపాలన పేరుతో ప్రజలను వంచిస్తున్నది ఈ ప్రభుత్వము అని అన్నారు ఇంతవరకు సరిగ్గా రైతులకు రుణమాఫీ చేయని చేతగాని ప్రభుత్వం అన్నారు ఈ ఖరీఫ్ సమయం అయిపోవస్తున్నా రైతుబంధు ఇంతవరకురాలేదన్నారు. తక్షణమే రైతులకు రుణమాఫీ కొర్రీలు పెట్టకుండా రుణమాఫీ చేయాలని రైతుబంధు వేయాలని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని అన్నారు. ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కాలువలు తెగిపోతే 20 రోజులు అవుతున్నా సాగునీటికి నీరు సరఫరా చేయలేని చేతగాని మంత్రులు అని తెలిపారు. ఓ పక్క రైతుల పొలాలు ఎండిపోతుంటే మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే కాలువలు మరమ్మత్తులు చేపించి నీటిని విడిచి రైతుల పంటలు కాపాడాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు జిల్లా నాయకులు దార్ల శంకర్ గౌడ్ చల్లానాగులు గాదె కృష్ణారావు వాడవల్లి నాగేశ్వరరావు రాయల రమేష్ తమ్మిశెట్టి కృష్ణ సంగీతం సాయి చందు పెరిక కృష్ణ చల్లా నరేష్, ఎల్లంకి సుధాకర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల గీతా కార్మిక అధ్యక్షుడిగా నాగపురి రవి గౌడ్



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్):** ఓదెల గీతా కార్మికుల నూతన అధ్యక్షునిగా నాగపురి రవి గౌడ్ ఉపాధ్యక్షుడిగా ముంజాల మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శుక్రవారం ఓదెల గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణంలో గీత కార్మికుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గతంలో అధ్యక్షుడిగా ఉన్న పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ పదవి కాలం పూర్తవడంతో శుక్రవారం గీతా కార్మికుల సమావేశం అనంతరం నాగపురి రవి గౌడ్ అధ్యక్షుడిగా ఉపాధ్యక్షుడు మహేందర్ ను ఏకగ్రీవంగా నియమించుకున్నారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను గీతా కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా శాలలతో సన్మానం చేశారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన గీతా కార్మికులందరికీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదములు అన్నారు అదేవిధంగా నాకు బాధ్యత అప్పగించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ నేపథ్యంలో గీతా కార్మికుల హక్కుల కోసం గీత కార్మికుల అభివృద్ధి కోసం గీతా కార్మికుల సంక్షేమం కోసం గీతా కార్మికుల సమస్యల కోసం ఎప్పటికప్పుడు ముందుండి కార్మికులందరికీ ఎలాంటి సమస్యలు ఎదురైనా వారు వెన్నంటి ఉండి సమస్యను పరిష్కరిస్తానని అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చే గీత కార్మికులకు సంబంధించిన సబ్సిడీలు వివిధ రకాల పథకాలను సరియైన టైంలో అర్హులందరికీ అందే విధంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు నాతో పాటు గీత కార్మికులందరూ ఐక్యతగా ఉండి సమన్వయంతో పని చేస్తే సాధించుకోలె నిది ఏమీ లేదని ఏకతాటిపై ఉండి ఎంతటి సమస్యలైనా పరిష్కరించుకునే విధంగా అవకాశం కల్పిస్తామని అన్నారు కార్యక్రమంలో నూతన డైరెక్టర్లు చింతల పరుశురాం నాగపురి పైడి రాజ్ మాచర్ల శంకర్ గట్టు అనిల్ ముంజల మధు మార్క చందు పోతుగంటి మహేష్ లను డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి గీతా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిల్లల ఎత్తు, బరువు తరచూ అంగన్వాడీ కేంద్రంలో సరి చూసుకోవాలి

**-పిల్లల తల్లిదండ్రులకు సూచన**
**-కొలిమికుంట మొదటి అంగన్వాడీ కేంద్రం లో జరిగిన**
**-శుక్రవారం సభ కార్యక్రమం**




**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని కొలిమికుంట లోని మొదటి అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం సభ కార్యక్రమం ని నిర్వహించారు. ఈయొక్క శుక్రవారం సభ కార్యక్రమం లో పిల్లల ఆరోగ్యము గూర్చి, అలాగే పిల్లలు ఆరోగ్యం గా వుండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్త లు గూర్చి తల్లులకి సూచించారు. పిల్లల ఎత్తు, బరువును అంగన్వాడీ కేంద్రం లో తరచూ సరి చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కేంద్రం టీచర్ మల్లీశ్వరి, పిల్లలు, తల్లులు హాజరు అయినారు.

# సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి



**ములుగు/నూగూరు వెంకటాపురం/సెప్టెంబర్ 20/ అక్షరం న్యూస్:** భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తల పెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి శ్రేణులు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ అన్నారు.సభ్యత్వ నమోదు కన్వీనర్ రామెల్ల రాజశేఖర్ అధ్యక్షతన మండల కేంద్రంలోని ర.భ. అతిథి గృహం ఆవరణలో శుక్రవారం జరిగిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.దేశంలో బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజ లకు వివరించి సభ్యత్వ నమోదు చేయాలని అన్నారు.గడపగడపకు బిజెపి సభ్యత్వం అందే లా ప్రతి కార్యకర్త కష్టపడి సభ్యత్వ లక్ష్యాన్ని పూర్తి చేసి బిజెపి బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో అభివృద్ధి,సంక్షేమ పాలన జరుగుతోందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు లక్ష్యంగా పెట్టుకొని మండలంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. అన్ని వర్గాల నుండి సభ్యత్వం స్వీకరించాల న్నారు.పోలింగ్ బూత్ ల వారీగా సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు.సభ్యత్వ నమోదు పై నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మ,అసెంబ్లీ కన్వీనర్ గలకోటి త్రినాధరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ పోలపల్లి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి అట్లూరి రఘురాం,మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్,సీనియర్ నాయకులు సంక హేమ సుందర్,లక్ష్మీపతి, మహిళా మోర్చా నాయకురాలు అంకాల దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు మంచి పోషకాహారం తీసుకోవాలి

**-ఇందిరా నగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన**
**-శుక్రవారం సభ కార్యక్రమం**



**చొప్పదండి కరీంనగర్,సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణము లోని ఇందిరా నగర్ కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం సభ కార్యక్రమం ని నిర్వహించారు. గర్భిణీ లకు, బాలింతలకు, కిషోర %ఋఋశ్రీబఋఋ%మంచి పోషక విలువలు వున్న ఆహార పదార్థాలని ప్రతి రోజూ తినాలని, పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాష్ ల గూర్చి తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రతి మంగళవారం మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ లు బీ. రజిత, సుజాత, ఆర్పీ ఏ. వసంత, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 20:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సవ స్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం ఎంఇవో రఘునందన్ రెడ్డికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా పొదల లవకుమార్ మాట్లాడుతూ పాఠశాలల్లో మూత్రశాలలు అధ్వాన్నంగా ఉన్నాయని, వ ధ్యాహ్న భోజనం మెనూలో పేర్కొన్నట్టు విద్యార్థులకు అందించాలని, మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గొడుగు రమేష్, స పెద్దాల లక్ష్మణ్. రొయ్యల మహేష్, బాసగర్ల అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం




**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్):** గీత కార్మికులకు కమ్యూనిటీ భవన్ ఎల్లమ్మ గుడి కి సిసి రోడ్డు మంజూరు చేయాలని గీత కార్మికులు ఎమ్మెల్యే విజయ రమణారావు వినతిపత్రం అందజేశారు. ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుల సంఘం సభ్యులు నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే విజయరమణ రావు నివాసంలో గీత కార్మికుల కమ్యూనిటీ భవనం అదేవిధంగా ఎల్లమ్మ దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గీత కార్మికులకు కమ్యూనిటీ భవనం లేక చాలా ఇబ్బంది పడుతున్నామని మాకు కమ్యూనిటీ భవనం నిర్మాణం చేసే విధంగా చూడాలని కోరడం జరిగిందని అదేవిధంగా రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం మంజు ఇప్పించాలని కోరడం జరిగిందని అన్నారు దానికి ఎమ్మెల్యే విజయ రమణారావు. స్పందిస్తూ తప్పకుండా కమ్యూనిటీ భవనము సిసి రోడ్ నిర్మాణం చేయడం కోసం తప్పకుండా మంజూరు చేయించి నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు సిరిసేటి శ్రీనివాస్ గౌడ్,కమిటీ సభ్యులు మాచర్ల రమేష్,నల్లగోని వెంకటేష్ నో గౌడ్,సిరిసేటి సదానందం,సింగిల్ విండో ఛార్మెన్ ఆళ్ళ సుమన్ రెడ్డి మరియు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## బైక్ దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం అనుబంధ గ్రామమైన హవల్దార్ పల్లిలో గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు బైక్ దగ్ధం చేసారు. బాధితుడు పోతరవేన రమేష్ తెలిపిన వివరాల మేరకు వ్యవసాయం, కూరగాయలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే రాత్రి బైక్ ఇంటిముందు పెట్టాడు. సుమారు రాత్రి ఒంటిగంట సమయంలో ఇంటి ముందు బైక్ మంటల్లో కాలిపోతుండగా గమనించాడు. మంటలను ఆర్పడానికి ప్రయత్నం చేయగా అప్పటికే పూర్తిగా తగలబడిపోయింది. తనకు ఎవరితో శత్రుత్వం లేదని, జీవనోపాధిని దెబ్బతీయడానికే గుర్తుతెలియని వ్యక్తులు బైక్ కు నిప్పుపెట్టి ఉంటారని ఆవేదన వ్యక్తం చేసాడు. జరిగిన ఘటనపై ములుకనూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపాడు.

## దొంగతనం కేసులో ఆరుగురు మహిళలకు జైలు శిక్ష




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.20/ అక్షరం లీగల్ న్యూస్:** బంగారం దొంగతనం కేసులో ఆరుగురు మహిళలకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాల ప్రకారం...జూలూరుపాడు మండలం వెంకన్నపాలెం కు చెందిన జాజిరియా సునీత వేంగనపాలెం క్రాస్ రోడ్డు వద్ద బంగారం షాప్ ను నడుపుతున్నారు. 2017 అక్టోబర్.13న బంగారం షాపులో బంగారం కొనేవాళ్ళ రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో, గుర్తుతెలియని మహిళలు బంగారు నగలు చూసి కొనకుండా వెళ్ళిపోయారు. తనకు అనుమానం వచ్చి సిసి పుటేజి చూడగా ఒకరు దొంగతనం చేసిన వస్తువును మరొకరికి ఇస్తూ అలా మొత్తం అందరు కలిసి వెళ్లిపోయారు. వారు దొంగిలించిన వెండి పట్టీల విలువ 7వేల రూపాయలు ఉంటుందని అంచనా, వారిని వెతకగా దొరకనందున జూలూరుపాడు పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని అప్పటి వరంగల్ జిల్లా నరసింహుల పేట మండలము పకీర తండా బొడ్డు తండాలకు చెందిన గుగులోతు కోబి, భూక్య మంక్తి, భూక్య అంకు, భూక్యా సీత, ఆంగోతు రాజి,లాకావత్ కాళీ లు దొంగతనం చేసినారని వారి దగ్గర వెండి పట్టీలను స్వాధీనం చేసుకుని , దర్యాప్తు అనంతరం ఆరుగురు మహిళలపై కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు.అనంతరం కోర్టులో ఏడుగురు సాక్షులను విచారించిన అనంతరము వారిపై నేరం రుజువుకాగా, ఆరుగురు మహిళల కు ఒక్కొక్కరికి ఆరు నెలల జైలు, శిక్ష 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ గా విశ్వశాంతి నాగలక్ష్మి లు నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ వి. రామమూర్తి, లైజాన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పీ. ఎస్. జూలూరుపాడు ,పిసి. పీ.ఉపేందర్ రావు లు సహకరించారు.

